




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:260 గురువారం ,13-11-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## భాగస్వామ్య సదస్సుకు

# సన్నద్ధమైన విశాఖ

- 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం - సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ
- దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న వివిధ సంస్థల ప్రతినిధులు
- పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు
- రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల ఎల్లుండి ప్రారంభం కానున్న సదస్సు



**విశాఖపట్నం, నవంబర్ 12 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (%జ××%) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. సదస్సు ను విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ %-% ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. బుధవారం ముఖ్యమంత్రి విశాఖ చేరుకున్న అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం



2లో

అయ్యారు. తర్వాత భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారు.

**నవంబర్ 13, గురువారం :**

గురువారం విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ %-% ఇండియా %-% యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా%-%యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

---

## 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా

# విద్యా సంస్కరణలు చేపట్టాలి

- డిగ్రీలతో పాటు నైపుణ్యాలపై యువత దృష్టి సారించాలి
- స్కిల్ అంతరాలను భర్తీచేసేందుకే ఏపీలో నైపుణ్య గణన
- ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ లక్ష్యం
- పెట్టుబడుల సదస్సులో మరో $120 డాలర్ల పెట్టుబడులు
- సీఐఐ - విట్ ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ లో మంత్రి లోకేష్


2లో

**అమరావతి, నవంబర్ 12 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** భారతదేశం త్వరలోనే $5 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుంది, దేశాన్ని $30 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్నది ప్రధాని నరేంద్ర మోడీ విజన్, ఆ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడానికి ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్ - విట్ ఏపీ సంయుక్తంగా అమరావతిలో నిర్వహించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భారతదేశాన్ని $5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునః రూపకల్పన చేయడం" అనే థీమ్ తో కాంక్లేవ్ ఏర్పాటుచేశారు, ఈ అంశంపై నేను ఏకీభవించడం లేదు, భారత్ త్వరలోనే $5 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుంది, $30 ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఎలా చేరుకోవాలన్నదే ఇప్పుడు మన ముందున్న ప్రశ్న. మానవవనరులు, మేధోసంపద లేకుండా ఆర్థికవృద్ధి సాధ్యం కాదు. ఈ మహోన్నత లక్ష్యఛేదనకు ఉన్నతవిద్యా రంగం వ్యూహాత్మక మూలస్థంభం.

---

## అడ్డంగా దొరికిపోతున్న

# శ్రీవారి కల్తీ లడ్డు దొంగలు

### -శరవేగం తో సిట్ విచారణ

### - తీవ్ర ఆందోళనాలో నాటి కల్తీ కారకులు

**తిరుమల, నవంబర్ 12 (లక్ష్యం ప్రతినిధి) :** కల్తీ నెయ్యి వ్యవహారంలో సూత్రధారి టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అంటూ తాజాగా మాజీ ఈవో ధర్మారెడ్డి సీబీఐ సిట్ ఎదుట వాంగ్మూలం ఇవ్వడం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.

కల్తీ నెయ్యిని సరఫరా చేసిన బోలెబాబా సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించే విషయంలో తమపై అన్ని విధాల ఒత్తిడి చేయించాడని, టీటీడీ చైర్మన్ హెూదాలో సుబ్బారెడ్డి ఒత్తిడి చేయడంతో అర్హత లేని బోలె బాబా సంస్థతో అయిష్టంగానే నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ కుదుర్చుకున్నామని.. బోలెబాబా సంస్థ సరఫరా చేసింది కల్తీ నెయ్యి అని తెలిసినప్పటికీ ఏమీ చేయలేకపోయామని సిట్ ఎదుట ధర్మారెడ్డి వాంగ్మూలం ఇచ్చినట్లు సమాచారం..!మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు దగ్గరి బంధువు అయిన



ఫైల్ ఫోటో

వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్ గా ఉన్న సమయంలో నెయ్యి కల్తీ కావడంతో.. తాజా పరిణామాలు రాజకీయంగా ఏపీ రాష్ట్రంలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి...!విచారణ జరుపుతున్నది కేంద్ర సర్కార్ ఆధీనంలోని సీబీఐ కావడంతో.. ప్రస్తుత పరిస్థితుల్లో దర్యాప్తు సంస్థపై నిందలు మోపాలేని దుస్థితిలో వైఎస్సార్సీపీ పడిపోయింది.కల్తీ నెయ్యి సుబ్బారెడ్డి వల్లే అని తేలిపోవడంతో.. ప్రపంచ వ్యాప్తంగా టీటీడీ భక్తులనుండి ఎదురయ్యే ఆగ్రహాన్ని ఎదుర్కోవడం ఎలా అనే ఆందోళనలో జగన్ పార్టీ పడిపోయినట్లు తెలుస్తోంది..!

---

## కేంద్ర మంత్రి పెమ్మసాని ఓఎస్డీగా ఐఆర్ఎస్ అధికారి కొమ్ముల కృష్ణమ నాయుడు..



**అమలాపురం, నవంబర్ 12 (లక్ష్యం ప్రతినిధి) :** కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఓఎస్డీగా (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) అమలాపురానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి కొమ్ముల కృష్ణమ నాయుడు నియమితులయ్యారు.కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఆదాయ పన్ను విభాగానికి చెందిన 2015 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి కృష్ణమ నాయుడు డిప్యూటీ సెక్రటరీ హెూదాలో ఈ బాధ్యతలు చేపడతారు.కేంద్ర నియామక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదంతో ఈ నియామకం జరిగిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పదవిలో కొనసాగుతున్నంత కాలం కృష్ణమ నాయుడు ఓఎస్డీగా విధులు నిర్వర్తిస్తారు. కృష్ణమ నాయుడు, అమలాపురం ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డా. కొమ్ముల ధన్వంతరి నాయుడు కుమారుడు. కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత దక్కించుకోవడంతో అమలాపురం ప్రాంత ప్రజలు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

---

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై వైయస్సార్ సిపి ప్రజా ఉద్యమం


2లో

- వైద్య వ్యవస్థను జగన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే చంద్రబాబు నిర్వీర్యం చేస్తున్నారు
- పేద విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటే చంద్రబాబు జీర్ణించుకోలేరు
-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై కూటమి సర్కార్ కు

---

## ప్రజలు మాడు పగలుగొట్టినా

# తీరు మారని జగన్‌రెడ్డి

- అసత్యాలతో పిపిపి వైద్య కళాశాలలపై అసంబద్ధ రాజకీయం
- ప్రభుత్వ కళాశాలల్లో రూ.20 లక్షలు ఫీజు పెట్టి నేడు మొసలి కన్నీరు
- కల్తీ మద్యం, కల్తీ లడ్డు, అవినీతి అక్రమాల నుండి దృష్టి మళ్లించడానికే కుటిల రాజకీయాలు
- ఇనుమడిస్తున్న ముఖ్యమంత్రి ఖ్యాతిపై రాజకీయ అక్కసు
- మాజీ సిఎం జగన్ దిగజారుడు రాజకీయాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

2లో

**అమరావతి, నవంబర్ 12 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వైద్య కళశాలల్లో వార్షిక ఫీజును సగం సీట్లకు రూ. 12 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేడు విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ కార్యకర్తల్ని రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కల్తీమద్యం, కల్తీ తిరుపతి లడ్డు, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన జగన్‌రెడ్డి తన రాజకీయ ఉనికి కోసం పిపిపి వైద్య కళాశాలలపై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు.ముఖ్యంత్రిగా ఉన్న కాలంలో ఐదేళ్లూ అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని సర్వశక్తులూ ఒడ్డినా...2024 ఎన్నికల్లో ప్రజలు జగన్‌రెడ్డి మాడు పగిలేలా తీర్పిచ్చినా మాజీ సీఎంకు జ్ఞానోదయం కలగలేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఒక ప్రకటనలో మండిపడ్డారు. విద్యారంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాను. వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాను.. డిబిటితో పేదల కన్నుల్లో కాంతిని నింపాను..అని నిరంతరం బొంకిన జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన విషయాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలని మంత్రి సూచించారు.

**ముఖ్యమంత్రిపై అక్కసుతోనే...**జగన్‌రెడ్డి హయాంలో అన్ని రంగాల్లో అదఃపాతాళానికి దిగజారడంతో రాష్ట్ర పునరుద్ధరణ చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజలు గత ఎన్నికల్లో ఎన్డీయేకు భారీ విజయాన్ని కట్టబెట్టారని మంత్రి సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రేయింబవలు కృషి చేస్తున్నారని , దరిమిలా ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు వెల్లువలా రాష్ట్రానికొస్తున్నాయని, 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయని, దారితప్పిన అన్ని రంగాలు, వ్యవస్థలు గాడిన పడుతున్నాయని మంత్రి అన్నారు. వీటితో సిఎం శ్రీ చంద్రబాబు ఖ్యాతి మరింత ఇనుమడింపజేస్తోందని, ఈ ఒరవడి కొనసాగితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే తీవ్ర భయాందోళనలతో జగన్‌రెడ్డి దుష్టరాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాల పూర్తి మద్దతుతో రాష్ట్రం అతివేగంగా ప్రగతివైపు పయనించడం సహించని జగన్ రెడ్డి రాజకీయ కుట్రలకు దిగజారుతున్నారని మంత్రి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, లేకున్నా శ్రీ చంద్రబాబు ప్రతి నిర్ణయం, ప్రయత్నం ప్రజోపయోగం కోసమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 10 ప్రభుత్వ వైద్య కళాశాలలకు పిపిపి పద్ధతిలో చేపట్టే నిర్ణయం కూడా ఈ కోవలోకే వస్తుందని మంత్రి అన్నారు. ఈ విషయంలో జగన్‌రెడ్డి అసత్య ప్రచారానికి ప్రజల్లో మద్దతు కనిపించలేదని ఆయన అన్నారు. **తాడేపల్లి ప్యాలెస్‌లో ఎన్ని సంతకాలు?**పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్న జగన్‌రెడ్డి ప్రజల మద్దతు లేకపోవడం తాడేపల్లి ప్యాలెస్‌లో ఎన్ని దొంగ సంతకాలు చేశారో చెప్పాలని మంత్రి నిలదీశారు. ప్రజల విచక్షణ, వివేకాలను అవమానించే విధంగా చేస్తున్న తన ప్రయత్నాలను ఇకనైనా జగన్‌రెడ్డి విరమించుకోవడం మంచిదని మంత్రి హితవు పలికారు.

---

## ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాల కోసం

# రూ.90 కోట్లు మంజూరు


2లో

- రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉంది
- చంద్రబాబు దూరదృష్టి, సమానత్వ నిబద్ధత వల్లే ముస్లింల అభివృద్ధి
- చంద్రబాబు చిత్తశుద్ధికి ముస్లిం సమాజం కృతజ్ఞతలు
- మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

అమరావతి, నవంబర్ 12 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

---

## తాండవ రిజర్వాయర్‌లో

# 10 లక్షల చేప పిల్లల విడుదల

### - రిజర్వాయర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, నవంబర్ 12 (లక్ష్యం ప్రతినిధి) :** మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాండవ రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి, అనంతరం స్పీకర్ అయ్యన్న గారు, కలెక్టర్ విజయకృష్ణన్ గారు కలిసి తాండవ నీటిలో 10 లక్షల చేప పిల్లలను (వింగర్లింగ్స్) వదిలారు.-ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల


2లో

అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, తాండవ రిజర్వాయర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, రైతులు మరియు మత్స్యకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మన పూర్వీకులు ఎంతో దూరదృష్టితో నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నర్సీపట్నం నియోజక ˇవర్గంతో పాటు పాకలపాడు,

---

# అనాదను ఆదుకున్న ఆటో డ్రైవర్లు

### - కుటుంబ సభ్యులందరినీ కోల్పోయిన యువతిని

### - మతిస్థిమితం కోల్పోవడం తో...

### దారితప్పి విజయవాడ చేరిన యువతి

**విజయవాడ, నవంబర్ 12 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** విజయవాడలో ఓ హృదయవిదారక ఘటన వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు మరణించడంతో నెల్లూరు జిల్లాకు చెందిన 19 సంవత్సరాల యువతి మానసిక వేదనతో బాధపడుతున్న ఆ యువతి, ఒంటరిగా నెల్లూరు నుంచి బస్సులో ప్రయాణించి విజయవాడ బస్టాండ్‌కు వచ్చింది.


2లో

దారి మధ్యలో ఆమె ఫోన్, పర్సు పోగొట్టుకోవడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. ఆకలితో, ఎక్కడికి వెళ్లాలో తెలియక, ఎవరూ లేని బాధతో ఆమె సమీపంలో ఉన్న

---

## బాలీవుడ్ నటుడు

# ధర్మేంద్ర క్షేమం


2లో

# మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై వైయస్సార్ సిపి ప్రజా ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి )

-కూటమి ప్రభుత్వ అరాచకాలను దీటుగా ఎదుర్కొంటాం

– ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన... ఆర్డిఓ కి వినతిపత్రం అందజేసిన నేతలు

**గుడివాడ, నవంబర్ 12 (లక్ష్యం ప్రతినిధి) :** పేద విద్యార్థులకు వైద్య విద్యను, నిరుపేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని, గుడివాడ ఆర్డీవో కార్యాలయం నందు నిరసన కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ కి వినతిపత్రం ఇచ్చిన వైసిపి నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో భావి తరాలు ఎంత నష్టపోతాయో ప్రజలకు వివరిస్తున్నాం. బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య,వైద్యం అందించాలన్న లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చేయగా,7 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తిచేసుకోగా మరో 10 నిర్మాణంలో ఉన్నాయన్నారు. 2019 వరకు ఆంధ్ర ప్రదేశ్ లో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ నిర్మించి అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు విద్య వైద్యం చేరువయ్యాల జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని,కానీ నేటి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా కుట్ర చేస్తున్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి డబ్బులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే ఉద్దేశంతోనే డబ్బులు లేవని ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నిర్మిస్తే ఎంతో మందికి ఉపాధి అవకాశాలతో పాటు డాక్టర్లు, నర్సులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.జగన్ ముద్ర రాష్ట్రంలో ఉండకూడదనే దుర్మార్గపు ఆలోచనతో పేదలకు కీడు చేయాలని చూస్తే కూటమికి పతనం తప్పదన్నారు. ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాలను నిశితంగా గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత తప్పదన్నారు.మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగించాలని పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు తీసుకొచ్చిన జీవో 590 వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శీను, మండలి హనుమంతరావు, ఎంవి నారాయణరెడ్డి,పెయ్యల ఆదము,పాలేటి చంటి, మట్ట జాన్ విక్టర్, కందుల నాగరాజు, చుండూరి శేఖర్,కొంకితల ఆంజనేయ ప్రసాద్,పుల్లేటికుర్తి కృష్ణారావు, తుల్లిమిల్లి యేషయ్య, తోట రాజేష్, షేక్ సయ్యద్,%ాఖ% అలీ సాహెబ్ (బాజీ), హారిక, గుదే రవి, కలపాల కిరణ్, శ్రీనివాస్ రెడ్డి సమాసాల నాని కొడాలి శివ, తోట సాయి, అగస్త్య కృష్ణ మోహన్, రషీద్, ఖాదర్ బెగ్, కాజా బేక్ జివిస్టి భాష, బలుసు జితేంద్ర, పిన్నమనేని రాఘవేంద్రరావు, రామ్మోహన్, గంటా శ్రీను, రాజేష్, జెర్మియా, జాన్ బెన్నీ లింగం, రమణ కుమార్ మెండా కిరణ్, గొర్ల రాజేష్, నితీష్ చంద్ర,మేడేపల్లి ప్రసాద్, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అనాదను ఆదుకున్న ఆటో డ్రైవర్లు

(మొదటిపేజీ తరువాయి )

ఆటో డ్రైవర్ల వద్దకు వెళ్లి సహాయం కోరింది.“నాకు ఎవరు లేరు.. కొంచెం టిఫిన్ పెట్టండి.. పని చేసుకుంటూ నేనే హాస్టల్‌లో ఉంటాను దయచేసి నన్ను అక్కడికి చేర్చండి” అని ఆ యువతి కన్నీళ్లు పెట్టుకుంది.యువతి పరిస్థితి చూసి ఆటో డ్రైవర్లు ముందుగా ఆమెకు టిఫిన్ ఏర్పాటు చేశారు. తరువాత విషయాన్ని అర్థం చేసుకున్న వారు తెలివిగా ఆలోచించి ఆ యువతిని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ పోలీసులు ఆమె మాటలు విన్న వెంటనే విషయం సీఐ గారికి పోలీస్ సిబ్బంది తెలియజేశారు. సీఐ గారు తక్షణమే స్పందించి వాసవ్య మహిళా మండలికి ఫోన్ చేసి, ఆ యువతి పూర్తిగా సురక్షితంగా ఉండేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.ఆమె బంధువులు వచ్చే వరకు ఆమెను వాసవ్య సంరక్షణలో ఉంచి, అన్ని విధాలుగా సహాయం అందించాలని పోలీసుల సూచన మేరకు చర్యలు వేగంగా తీసుకున్నారు.కాలుష్యంతో నిండిన ఈ కాలంలో ఇలాంటి మానవత్వం చూపిన ఆటో డ్రైవర్లపై, అలాగే వెంటనే స్పందించి రక్షణ కల్పించిన కృష్ణలంక పోలీసులపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# తాండవ రిజర్వాయర్‌లో 10 లక్షల చేప పిల్లల విడుదల

(మొదటిపేజీ తరువాయి )

కోటవురట్ల, కోటనందూరు, తుని వరకు రైతాంగం ఈ రిజర్వాయర్‌పై ఆధారపడి ఉందన్నారు.

-గత ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కనీసం గేట్లకు పడిన కన్నాన్ని కూడా పూడ్చలేని దుస్థితిలో గత పాలన సాగిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికైన రిజర్వాయర్ కమిటీ సభ్యులు (324 మంది) రిజర్వాయర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు.– నాతవరం నుండి తాండవ జంక్షన్ వరకు ఉన్న ఇరిగేషన్ రోడ్డును గతంలో పట్టించుకోలేదన్నారు. తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఆ రోడ్డును ఆర్‌అండ్‌బీ శాఖకు బదిలీ చేయించానని, రూ. 6.36 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఒకటి రెండు నెలల్లో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.–అలాగే, జంక్షన్ నుండి ప్రాజెక్ట్ స్పిల్‌వే వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు అవసరమని అధికారులు చెప్పారని, ఈ నిధులను సీఎస్ఆర్ గ్రాంట్ల ద్వారా సమీప ఫ్యాక్టరీల నుండి సేకరించి, రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి సంపూర్ణంగా కృషి చేస్తానని గౌరవ స్పీకర్ గారు తెలిపారు.– రిజర్వాయర్‌పై ఆధారపడి 14 గ్రామాల మత్స్యకారులు జీవిస్తున్నారని, వారికి లబ్ధి చేకూర్చేందుకే 10 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు 60 ఏళ్ల నుండి 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తుందని, ఈ ప్రాంతంలో ఇప్పటికే 62 మంది లబ్ధిదారులు ఈ పెన్షన్ పొందుతున్నారని తెలియజేశారు.–ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఆర్డీవో వివి రమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తాండవ డి ఈ అనురాధ, ఎఫ్ డి ఓ నాగమణి, నాతవరం ఇన్చార్జి ఎమ్మార్వో మహేష్, ఉమ్మడి విశాఖ జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి. లక్ష్మణరావు, అనకాపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి పి విజయ, స్థానిక నాయకులు, అధికారులు, రిజర్వాయర్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లు మంజూరు

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025%–%26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో తొంబై కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్ లకు నెలకు రూ.15,000 చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు దూర దృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజ్జిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

# బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర క్షేమం

(మొదటిపేజీ తరువాయి )

**ముంబై, నవంబర్ 12 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :**

బాలీవుడ్ నటుడు గోవిందా (61) తాను క్షేమంగానే ఉన్నానని తెలిపారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను బాగానే ఉన్నట్లు వెల్లడించారు. వర్కౌట్లు చేయడం వల్ల తాను అలసిపోయానని తెలిపారు.వర్కౌట్ల కంటే యోగా, ప్రాణాయామం ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. యోగా, ప్రాణాయామానికి తన జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు.గోవిందా గత నెల రోజులుగా చాలా బిజీగా ఉంటున్నారని, అందువల్ల ఇలా జరిగి ఉండవచ్చని గోవిందా స్నేహితుడు, లాయర్ బిందాల్ వెల్లడించారు.విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆయన క్షేమంగా ఇంటికి చేరుకున్నట్లు వెల్లడించారు. గోవిందా మంగళవారం అర్ధరాత్రి స్పృహ కోల్పోయారు. దీంతో జుహూలోని ఓ ఆసుపత్రిలో ఆయనను చేర్పించారు. కొన్ని గంటల చికిత్స అనంతరం వైద్యులు ఆయనను డిశ్చార్జ్ చేశారు.

### 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా

# విద్యా సంస్కరణలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి )

**ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు లక్ష్యం**

గత 17నెలల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల కారణంగా ఏపీకి %వి%120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. త్వరలో జరగబోయే పెట్టుబడుల సదస్సులో మరో%వి%120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ పెట్టుబడులు మా లక్ష్యం, రాష్ట్రాలు బలంగా ఉంటే దేశం బలోపేతమవుతుంది. రాష్ట్రాలు పోటీ పడితే భారతదేశం గెలుస్తుంది. పెట్టుబడుల ఆకర్షణకు వేగం ముఖ్యం. మనం మార్పులను అందరికంటే ముందుగా స్వీకరించాలి. అమరావతిలో రాబోయే మూడేళ్లలో మీరంతా అద్భుతాలను చూడబోతున్నారు. యువత కలల సాకారానికి చిత్తశుద్ధితో కృషిచేయాలి. ఏపీలో ఎన్నో ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. కరిక్యులమ్ మార్పులు అంత ఈజీకాదు, అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యారంగంలో మార్పు అనివార్యం. ఆ దిశగా ఉన్నత విద్యారంగంలో సంస్కరణల అమలుకు ఉన్నత విద్యారంగ నిపుణులు కృషిచేయాలి.

**డెమొగ్రఫిక్ డివిడెండ్ మన సొంతం**

భారత జనాభాలో 54 శాతం మంది 25 సంవత్సరాలలోపు వయస్కులు ఉన్నారు. ప్రపంచంలోనే అత్యంత బలీయమైన యువశక్తి మనకు మాత్రమే సొంతం, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్. అయితే యువతను భవిష్యత్తుకు అవసరమైన విద్య, ఉద్యోగ యోగ్యమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినపుడే వారు మనకు వాస్తవిక డివిడెండ్ అవుతారు. భారతదేశపు పని యోగ్య జనాభాలో కేవలం 34.7 శాతం మందికి మాత్రమే అధికారిక నైపుణ్య శిక్షణ ఉంది. దక్షిణ కొరియాలో 96%, జపాన్‌లో 80%, జర్మనీ 75% తో పోలిస్తే భారత్ లో చాలా తక్కువ. మన ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో కేవలం 28.4 శాతం మాత్రమే ఉంది.

**నైపుణ్యాలపై దృష్టి సారించాలి**

ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగయోగ్యులు. ఇది మేధస్సు లోపం కాదు. మనం బోధించే అంశాలు, మార్కెట్ అవసరాల మధ్య అసమతుల్యత దీనికి ప్రధాన కారణం. మన ఉన్నత విద్యాసంస్థల్లో 3-4 సంవత్సరాల కోర్సులు పూర్తిచేసినా ఉద్యోగావకాశాలు రావడంలేదు. కానీ అమీర్ పేటలో కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే



అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని భర్తీచేసేందుకు ఉన్నత విద్యారంగంలో ప్రాథమికంగా మార్పురావాలి. యువత డిగ్రీ పొందడంతోపాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టిసారించాలి. ప్రస్తుతం మనముందున్న ప్రధాన సవాలు నైపుణ్యలేమి. విద్యారంగం, పరిశ్రమల మధ్య స్థిరమైన అంతరం ఉన్నదనేది కఠోర సత్యం. ఈ సమస్యను అధిగమించేందుకు వేగవంతంగా సంస్కరణలు అమలు చేయాల్సి ఉంది. పరిశ్రమల్లో సాంకేతికతలపై ఫ్యాకల్టీ అధ్యయనం, టెక్నాలజీకి అనుగుణంగా డైనమిక్ కరిక్యులమ్, అభ్యాస అనుభవాన్ని ఇచ్చే స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థులకు మెంటర్‌షిప్, కెరీర్ మార్గదర్శకత్వం వంటివాటిపై దృష్టిసారించాల్సి ఉంది.

**స్కిల్ గ్యాప్ భర్తీకే స్కిల్ సెన్సస్**

ఆంధ్రప్రదేశ్ లో 16నెలల క్రితం కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ సెన్సస్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ప్రొఫైల్ లోని నైపుణ్యాన్ని అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. ఈ కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించాం. యువతకు అవసరమైన స్కిల్ ట్రైనింగ్ అందించి పరిశ్రమ అవసరాల మేరకు వర్క్ ఫోర్స్ ను తయారు చేయడమే స్కిల్ సెన్సస్ లక్ష్యం. దీంతోపాటు 'నైపుణ్యం పోర్టల్' పేరిట కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారాన్ని తయారుచేశాం. త్వరలో ఈ పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం. ఇది స్కిల్స్, ఉపాధి మధ్య అంతరాన్ని తొలగించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. మన యువత సానుకూల దృక్పథం, క్రమశిక్షణలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు. ఐటీ రంగంలో ఈరోజు తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన ఐటి కంపెనీల్లో కీలకస్థానాల్లో ఉన్నారు.

**$2.4 ట్రిలియన్ ఎకానమీ మా లక్ష్యం**

ఉన్నత విద్యారంగంలో మార్పును తెచ్చే ఐఐటీ – తిరుపతి, ఐఐఎం – విశాఖపట్నం, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలు , %ఎం-్యా% వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఏపీలో ఉండటం మాకు గర్వకారణం. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు నెక్స్ట్ జనరేషన్ జాబ్స్, స్టార్టప్స్ కు సిద్ధంగా ఉంది. డేటా సెంటర్లు, క్వాంటమ్, ఇన్నోవేషన్స్ లో ఏపీ ముందు వరుసలో ఉంది. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మేం విజన్ -2047 డాక్యుమెంట్ “స్వర్ణ ఆంధ్ర” తో ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను %వి%2.4 ట్రిలియన్ ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం.

**మార్పునకు 5 అంశాలు కీలకం**

ఈ ప్రయాణంలో విద్యే మూలస్తంభం కాగా, ఐదు రంగాలు పరివర్తన అనుబంధ స్తంభాలు. ఏపీ ఉన్నత విద్యారంగాన్ని నాలెడ్జి అండ్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చడానికి ఇవి దోహదపడతాయి. 1.కరిక్యులమ్ టు కెరీర్: పుస్తకాల్లోని పాఠాలే కాకుండా నైపుణ్యం, సమస్య - పరిష్కారాలతో కూడిన విద్యాబోధన. ఇందుకోసం పరిశ్రమతో కలిసి సిలబస్ రూపొందించి, ఉద్యోగాలకు సరిపడా సమతుల్యత సాధించాలి. 2. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్: ప్రతి యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, పేటెంట్ సెల్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కనీసం 25 శాతం విశ్వవిద్యాలయ సంస్కరణలు కార్యరూపంలోకి రావాలి. 3. డిజిటల్ భవిష్యత్ నైపుణ్యాలు: ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్, గ్రీన్ టెక్నాలజీ %ఊ% రోబోటిక్స్ కోర్సులు విస్తరించాలి. ప్రతి గ్రాడ్యుయేట్ డిజిటల్ నైపుణ్యం కలిగి, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలు సాధించగలిగేలా చూడాలి. 4.అంతర్జాతీయాకరణ: ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో పరస్పర డిగ్రీలు, పరిశోధన భాగస్వామ్యాలు ఏర్పాటు చేయాలి. భారతదేశంలో విద్యను సాఫ్ట్ పవర్ ఎగుమతిగా అభివృద్ధి చేయాలి. 5. ప్రాంతీయ సమతుల్యత, వ్యాప్తి: వేగవంతమైన పారిశ్రామికీకరణకు క్లస్టర్ బేస్డ్ విధానాన్ని రూపొందించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఫస్ట్ జెన్ ఫౌండర్ %ఊ% సీఈవో ఫిలిప్ ఆస్మన్, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి, సిఐఐ ఏపీ వైస్ చైర్మన్ శరణం నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భాగస్వామ్య సదస్సుకు సన్నద్ధమైన విశాఖ

(మొదటిపేజీ తరువాయి )

**నవంబర్ 14, శుక్రవారం :**

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

**నవంబర్ 15, శనివారం :**

సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :**

సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటన, సిఐఐ సమ్మిట్ అప్ డేట్స్**

సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు బుధవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి నేరుగా విశాఖ చెరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- సాయంత్రం 6 గంటలకు విశాఖ చేరుకున్న సిఎం చంద్రబాబు

-నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించే 30వ సి.ఐ.ఐ పార్ట్నర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై అధికారులు, మంత్రులతో సమీక్షించనున్న సిఎం చంద్రబాబు.

-బుధవారం రాత్రి భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో భేటీ అయిన సిఎం చంద్రబాబు

-4 రోజుల పాటు వరుసగా వన్ టు వన్ భేటీలు, సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో విశాఖ నుంచి పాల్గొననున్న సీఎం

నవంబర్ 13, గురువారం

-భాగస్వామ్య సదస్సుకు తరలివస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో నేడు వరుస భేటీలు

- నేడు నోవాటెల్ హోటల్ లో ఉదయం 'ఇండియా%-% యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం'లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

-పార్ట్నర్స్ ఇన్ ప్రోగ్రెస్' %-% సస్టైనబుల్ గ్రోత్‌పై ప్రారంభ సెషన్ లో పాల్గొననున్న సిఎం

-తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు

-'వైజాగ్ ఎకనామిక్ రీజియన్'పై జరిగే కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం

-సి.ఐ.ఐ నేషనల్ కౌన్సిల్ నిర్వహించే ప్రత్యేక సమావేశానికి హాజరు.

-నేడు చివరిగా నెట్వర్క్ డిన్నర్‌లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

నవంబర్ 14, శుక్రవారం

నవంబర్ 14న సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభం

-సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్

-సమావేశానికి విచ్చేయనున్న వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

-మొదటగా ఏపీ పెవిలియన్‌కు ప్రారంభోత్సవం

-'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సెషన్‌లో సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రసంగం

-సదస్సు నుంచే ఎపిలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీల ప్రారంభం

-సింగపూర్ కు నేరుగా విమాన సర్వీసులపై ఒప్పందం

-ఏపీ రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం ముఖ్య ప్రసంగం

-విశాఖలో లులూ మాల్‌కు శంకుస్థాపన

-శుక్రవారం చివరిగా బిజినెస్ టుడే ఇంటర్వ్యూ, గాలా డిన్నర్‌కు సీఎం

నవంబర్ 15, శనివారం

నవంబర్ 15న జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో సమావేశాలు

-గూగుల్, శ్రీ సిటీ, రేమండ్, ఇండోసోల్ వంటి ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమాలు.

-బహ్రెయిన్, న్యూజిలాండ్, జపాన్, కెనడా, మెక్సికో ప్రతినిధులతో సీఎం భేటీలు

-'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ', 'సస్టైనబుల్ సిటీస్', 'ఆంధ్ర టూరిజం విజన్' సెషన్లు

-మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన 'ఏఐ అండ్ ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్'పై ముఖ్య చర్చ

-'ఇన్వెస్టింగ్ ఫ్రమ్ అబ్రాడ్ : ఎన్ఆర్టీస్ ఫర్ వికసిత్ భారత్' పై సీఎం సమీక్ష

-సదస్సులో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా బ్రీఫింగ్, వాలెడిక్టరీ సెషన్ నిర్వహణ

-మొత్తంగా సదస్సులో 100కి పైగా అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశాలు, 30కి పైగా ఒప్పందాలపై సంతకాలు

-అలాగే ఏఐ, స్పేస్, గ్రీన్ హైడ్రోజన్, టూరిజం, ఎంఎస్ఎంఈ, ఫైనాన్స్ రంగాలపై కీలక చర్చలు

-ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడంతో పాటు, భారీఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సదస్సు నిర్వహణ

-విశాఖ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా యంత్రాంగాన్ని సన్నద్ధం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

-సదస్సుల్లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల కు సంబంధించి ఒప్పందాలు జరిగే అవకాశం

-సమ్మిట్ ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే దేశ విదేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ రోడ్ షోలు, పర్యటనలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు

# ప్రజలు మాడు పగలుగొట్టినా తీరు మారని జగన్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి )

నాడు భారీగా ఫీజులు పెంచి నేడు మొసలి కన్నీరా? మున్నెడూ లేని విధంగా అధికారంలో ఉన్నప్పుడు సెల్ఫ్ ఫైనాన్సింగ్ అంటూ కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సగం సీట్లకు వార్షిక ఫీజును రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా ఎందుకు నిర్ణయించారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని మంత్రి నిలదీశారు. ఆ స్థాయిలో ఫీజులను పెంచడం ప్రైవేటీకరణ కాదా అని మంత్రి ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకొస్తానన్న ధీమాతో రూ.8,480 కోట్లతో 17 వైద్య కళాశాలల నిర్మాణాన్ని తలపెట్టి, దానిని ఒక అక్రమ సంపాదన మార్గంగా మలచుకోవడం జగన్‌రెడ్డి కుట్ర అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

ఇకనైనా ప్రజలకు జగన్ జవాబు చెప్పాలి

పిపిపి విధానంపై అసత్య ప్రచారం చేస్తున్న మాజీ సిఎం ఇకనైనా ప్రజలకు సమాధానం చెప్పాలని కొన్ని ప్రశల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ సంధించారు.

1) 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2025-26 నాటికి అదనంగా 2,550 ఎంబిబియస్ ప్రవేశాలు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారా లేదా?

2) ఇచ్చిన హామీకి భిన్నంగా మీ హయాంలో నాలుగేళ్లలో కేవలం 750 ప్రవేశాలు మాత్రమే ఎందుకు జరిగాయి?

# ప్రజాగ్రహం గ్రహించి వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

గుంటూరు నవంబర్ 12( లక్ష్యం న్యూస్)ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే యోచనను ఈప్పటికైనా ప్రభుత్వం విరమించుకోవాలని వైయస్సార్సీపి నేతలు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్, నగర పార్టీ ఇంచార్జ్ నూర్ ఫాతిమా హితవు పలికారు .బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా భారీ ఆందోళన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బిఆర్ స్టేడియం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి అంటూ నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మోదుగుల



వేణుగోపాల్ రెడ్డి ,నూరు ఫాతిమా మాట్లాడారు .జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రభుత్వ వైద్య కళాశాలలలో కూటమి ప్రభుత్వం ,కుట్రతో ప్రైవేట్ పెట్టుబడిదారులకు అప్పగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు .వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో ఎస్సీ,ఎస్టి, బీసీ,తో పాటు పేద వర్గాలు అందరికీ కూడా, వైద్య సీట్లు అందని ద్రాక్ష ల మారతాయనిఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ కుట్రను ప్రజలంతా చి కొడుతున్నారని, ఈప్పటికైనా కళాశాలల ప్రైవేటీకరణను సంపూర్ణంగా విరమించుకోవాలని మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, నూరు ఫాతిమా డిమాండ్ చేశారు. ఉపేక్షిస్తే మరింత ఆందోళనకు ఓడి కడతామని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన బ్రహ్మనాయుడు స్కూల్ విద్యార్థులు

**నవంబర్ 12 ,కారంపూడి, (లక్ష్యం న్యూస్)**

ఈనెల 8 వ తారీకున ఎస్ జి ఎఫ్ గేమ్స్ అండర్-14 మరియు అండర్-17 బాల బాలికలకు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు లయోలా హై స్కూల్, వినుకొండ నందు జరిగినవని, అండర్-17 బాలుర విభాగంలో ఎ.శ్రీను 10 వ తరగతి, వై.అరుణ్ 8వ తరగతి. బాలికల విభాగంలో వై.హర్షిత 9వ తరగతి. అండర్-14 విభాగంలో డి.అఖిల్ 9వ తరగతి, కె.దత్తు 8వ తరగతి, బి.జాన్ జీవన్ 9వ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషిరెడ్డి తెలిపారు. అండర్-17 విభాగం వారు ఈనెల 22 నుండి 24 వ తేదీ వరకు డి యస్ ఏ కాకినాడ, నందు రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో, అండఅండర్-14 విభాగం వారు ఈనెల 21 నుండి 23 తేదీ వరకు జడ్పీహెచ్ఎస్ లంకల పాలెం, అనకాపల్లి జిల్లా నందు రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల పిడి స్వర్ణ రాజు తెలిపారు. మన పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి 6రు విద్యార్థులు ఎంపికైనందుకు సంతోషంగా ఉందని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాల నాయక్ అభినందించారు. ఎంపిక కాబడిన ఆరుగురు విద్యార్థులను మరియు పాఠశాల పీడీ లైన బి.ఐ.స్వర్ణ రాజు, డి.అమల మరియు యన్.సుస్మిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్,



ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# గురువారం ఉదయం 10 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా భవన్ ల నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష

2014వ సంవత్సరం నుండి ఇంతవరకు ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ - జాషువా భవన్ ల నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రేపు గురువారం ఉదయం 10 గంటలకు లాడ్జి సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష. దీంతోపాటు 2014 సంవత్సరానికి ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్ లో నాగార్జున స్టడీ సెంటర్ ఉండేది. ఈ స్టడీ సెంటర్ లో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్ర కులాల పేద విద్యార్థులకు సివిల్స్ గ్రూప్స్ పరీక్షలకు ప్రభుత్వం ఉచితంగా కోచింగ్ ఇచ్చేది. నూతన భవన్ నిర్మించేందుకు గాను పాత భవన్ ను భవన్ ను కూల్చివేసి నూతన భవన్ ను ప్రారంభిస్తామని చెప్పి శిలాఫలకాలు వేసిన ప్రభుత్వాలు ఇంతవరకు ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన భవన్ ను ప్రారంభించి నాగార్జున స్టడీ సెంటర్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేద విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ గ్రూప్ పరీక్షలకు కోచింగ్ ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నాను. ఈ దీక్షకు విద్యార్థి, కార్మిక, కర్షక, మేధావి, దళిత, బహుజన ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. బి.విల్సన్, కవి, జర్నలిస్ట్, అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్.ం

# మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ సహకారంతో షేక్ రహంతుల్లా కు బడ్డి కొట్టు అందజేత



**మంగళగిరి నవంబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి 30 వ వార్డు కు చెందిన చెందిన షేక్ రహంతుల్లా జీవనోపాధి కోసం వ్యాపారం చేసుకోవడానికి బడ్డి కొట్టు కావాలని నారా లోకేష్ గారికి అర్జీ రూపంలో విన్నవించుకోగా బడ్డీ కొట్టును అందజేయించిన నారా లోకేష్,రహంతుల్లా కు బడ్డీ కొట్టును అందజేసిన వారిలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,30 వ వార్డు అధ్యక్షులు భైరబోయిన శివశంకర్, పట్టణ కమిటీ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు

# వైద్యసేవలో నియోవిజన్ సేవలు మరువలేనివి

## అన్నా టిడిపి రాష్ట్ర కార్యదర్శి :: గంటా నూకరాజు



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 12::**

చూపు కోల్పోయిన అభాగ్యులకు కంటిచూపును రప్పించి వారి కళ్ళల్లో వెలుగులు నింపడమే ద్యేయంగా పని చేస్తూ విశిష్టసేవలు అందిస్తున్న నియోవిజన్ ఆసుపత్రి వైద్యుల సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.భీమిలి జోన్ 3వ డివిజన్ మెయిన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వాణిద్య సముదాయం ఆవరణలో నియోవిజన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కంటి చూపుకు సంబందించిన మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు ఈరోజు జరిగిన క్యాంపు ద్వారా 200 మందికి పైగా బాధితులకు కళ్ళను పరీక్షించి వారికి కావలసిన వైద్య సేవలు అందించారు 20 మందికి మెడికల్ క్యాంపు ఆవరణ లోనే కళ్ళజోడులను అందించగా 30 మందికి కాటరాక్ట్ సమస్య ఉందని సర్జరీకి సిపార్సు చేసారు. ఈ సందర్బంగా గంటా నూకరాజు మాట్లాడుతూ నియో విజన్ సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఎంతోమంది పేదలకు ఉచితంగా కళ్ళ పరీక్షలు నిర్వహించి అక్కడకక్కడే మందులు అందించడం, కళ్ళజోడు అందించడం జరిగిందని అన్నారు. కళ్ళల్లో మేజర్ సమస్య ఉన్నట్లయితే మెయిన్ ఆసుపత్రికి సిపార్సు చేయడం అక్కడ వారికి కావలసిన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇంతటి సేవలు చేయుటకు ముందుకు రావడం భీమిలి ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. నియో విజన్ సేవలు ఇంకా మున్ముందు మా భీమిలి ప్రజలకు అందించాలని గంటా నూకరాజు ఆసుపత్రి సిబ్బందికి విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు మారోజు సంజీవ్ కుమార్, గండి బోయిన పోలిరాజు క్యాంపు మేనేజర్ సాయి కుమార్, సిబ్బంది పవన్, మధు, జ్ఞానేశ్వరి, సురవి, సాయి లక్ష్మి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

## -మానవత్వం చాటుకున్న ఖిద్మత్ టీమ్



**మంగళగిరి నవంబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఆపదలో ఉన్న పేదవారికి తమ వంతు సహాయం అందజేసే ఖిద్మత్ టీమ్ సభ్యులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ కు చెందిన షేక్ మీరావలి అనే వృద్ధుడు ఇటీవల ప్రమాదవశాత్తూ జారిపడటంతో కాలు విరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం నగరానికి చెందిన ఖిద్మత్ టీమ్ సభ్యులు బుధవారం ఆయన నివాస గృహానికి చేరుకుని రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మంచి మనస్సుతో మానవత్వంతో ముందుకు వచ్చి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసిన ఖిద్మత్ టీమ్ సభ్యులకు బాధితుని కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖిద్మత్ టీమ్ సభ్యులు షేక్ షఫీ, మూసా, షేక్ ఖాదర్ బాష, షేక్ బషీర్, షేక్ మహబూబ్, షేక్ బాజి (బచ్చే) పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల ర్యాలీ

## - 40 శాతం మజూరి పెంపుదల కోరుతూ భారీ ప్రదర్శన

**మంగళగిరి నవంబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

చేనేత కార్మికులకు 40 శాతం మజూరి పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళగిరిలో బుధవారం వందలాది మంది చేనేత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పాత మంగళగిరిలోని భావనా ఋషి కళ్యాణ మండపం వద్ద ప్రారంభమైన ర్యాలీ, మెయిన్ బజార్ మీదుగా షరాఫ్ బజారులోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ నాయకులకు, మంగళగిరి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులు విక్రయదారుల సంఘ ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు,




పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ౨ రెండు సంవత్సరాలకు ఒకసారి మజూరి పెంపుపై చేనేత కార్మిక సంఘాలు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ మధ్య చర్చలు జరిగే పద్ధతి ఉందని, ఈసారి ఆ కాలపరిమితి 19వ తేదీతో ముగియనుందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి చేనేత కార్మికుల జీవనోపాధి కష్టసాధ్యమైందని, అందువల్ల కనీసం 40 శాతం మజూరి పెంపు అవసరమని వారు డిమాండ్ చేశారు. మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాద్ (మణి), వస్త్ర ఉత్పత్తిదారులు విక్రయదారుల సంఘ అధ్యక్షులు కాసుల రవి మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ సమర్పించిన మెమోరాండాన్ని స్వీకరించామని, త్వరలో తమ కమిటీ సమావేశంలో చర్చించి చేనేత కార్మిక సంఘ నాయకులను చర్చలకు ఆహ్వానిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు దోకిపర్తి రామారావు, బత్తుల గిరి, జంజనం వెంకటసుబ్బారావు, భీమిశెట్టి బాలతేదేరు, కౌతవరపు వెంకటేశ్వరరావు, దొడ్డి ఈశ్వరరావు, వి. దుర్గాప్రసాద్, సాదు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# కొలువు దీరిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి





**గుంటూరు నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)**

.రైలు పేట లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఆలయంలో వైభవంగా జరిగింది. పాలకవర్గ కమిటీ చైర్మన్ వేదాంతం శ్రీనివాస శర్మ, సభ్యులు ఆది లక్ష్మి, రంగా రత్నశ్రీ ,గజిబిల్లి అంకారావు, మోతే వెంకట శేషగిరిరావు తదితరులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్య సంఘం నేత కొనకళ్ళ సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ,ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డిప్యూటీ మేయర్ సజల,స్థానిక కార్పొరేటర్ సమత ,స్థానిక టిడిపి నేత చిన్న తదితరుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. పాలకవర్గం చేత ఎమ్మెల్యే నసీర్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు .శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్ వైభవానికి, నూతన పాలకవర్గం పాటుపడాలన్నారు. ముఖ్యంగా ఆలయ ఆస్తుల వివాదాలను చట్టపరంగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని ,ఆలయా లఆదాయ పెంపుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించారు .అలాగే నగరంలోని ఆలయాల అభివృద్ధికి అన్ని రకాల కార్యాచరణతో కూడిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అందుకు అవసరమైన నిధులు కేటాయింపు జరిగిందన్నారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యం నిత్యం జరిగేలా నూతన పాలకమండోళు ,, ప్రభుత్వం చూస్తుందని ఎమ్మెల్యే నసీర్ వివరించారు. అలాగే నూతన పాలకవర్గం చైర్మన్ వేదాంతం శ్రీనివాస శర్మ మాట్లాడారు. ఇప్పటికే నిర్లక్ష్యానికి గురైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి ,నూతన సదుపాయాలు ,సౌకర్యాలు కల్పించేందుకు దాతలు, ప్రభుత్వంతో కలిసిముందుకు సాగుతామనిప్రకటించారు. అలాగే ఆలయ నిర్మాణ వివాదాలు పరిష్కారమయ్యేందుకు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి తన వంతు కార్యాచరణ ఉంటుందని శ్రీనివాస శర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని వివిధ పార్టీల నాయకులు అభినందించారు. ప్రసన్నాంజనేయ సేవలో నూతన పాలకవర్గం ధరించాలని పిలుపునిచ్చారు.

# బోదకాలు వ్యాధి నిర్ధారణకై రక్తనమూనాల సేకరణ

కొల్లిపర నవంబరు 12 (లక్ష్యం న్యూస్)

దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామంలో బుధవారం రాత్రిపూట జరిగిన బోధవ్యాధి నిర్ధారణ రక్త పూతలను జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా కొన్ని నిర్దేశిత గ్రామాలలో మరియు పట్టణాలలో బోధవ్యాధి నిర్ధారణకై రాత్రిపూట పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ వ్యాధి ఆడ క్యూరెక్స్ దోమ కుట్టడం వలన ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని,దోమ మానవ శరీరంలోకి మైక్రోఫైలేరియా ప్రవేశించడం ద్వారా ఈ బోధవ్యాధికి గురికావడం జరుగుతుందని తెలిపారు. ఈ మైక్రో ఫైలేరియా ని గుర్తించడానికి రాత్రి పూట పరీక్షలు మాత్రమే నిర్ధారించాల్సి ఉందని,అందువలన నిర్ణీత గ్రామాలు పట్టణాలలో ఈ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. రాత్రిపూట నిర్వహించే రక్త పూతల నమూనాల యొక్క ముఖ్య ఉద్దేశ్యము బోధవ్యాధి కేసులను ముందుగా గుర్తించటం వారిలో అంగవైకల్యము రాకుండా చూడటం ఒకరి నుండి మరొకరికి వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండుటకై ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వంకదార సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్ గోనుగుంట శ్రీనివాసరావు,దాది శివరామకృష్ణ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# లాలాపేట ఇక్బాల్ మసీద్ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**గుంటూరు నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)**

పాత బస్టాండ్ కుడలిలోని లాలాపేట ఈగ్బాల్ మసీదుకు బుధవారం శంకుస్థాపన జరిగింది. కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన మసీదు స్థానంలో నూతన మసీదు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ,కార్పొరేటర్ చిష్టి, మసీదు పెద్ద అన్సారి తో పాటు పలువురు, మసీదు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్, కార్పొరేటర్ చిట్టి మాట్లాడారు .పాత మసీదు సుమారు వందేళ్ళ క్రితం నిర్మించారని ,ప్రస్తుతం పాత మసీదు స్థానంలో నూతన మసీదు నిర్మాణానికి వడిగట్టామన్నారు.అందరి సహకారంతో మసీదు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 1000 మంది ముస్లింలు ఈ మసీదుకు వచ్చి వెళు



తుంటారు అన్నారు. ఈ నేపథ్యంలో మసీదును నూతనంగా నిర్మించేందుకు సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలను తల.పెట్టామన్నారు. ప్రభుత్వం, వోక్స్ పోర్డు, ముస్లిం దాతల నుండి నిధులు సేకరిస్తామనిఅలాగే తామంతా కూడా భరిస్తామని చెప్పారు. ఇక్బాల్ మసీదును సాధ్యమైనంత త్వరితంగా పూర్తిచేసేందుకు కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నసీర్, కార్పొరేటర్ చిష్టి ప్రకటించారు అలాగే ఇప్పటివరకు మసీదు వద్ద ఉపాధి పొందుతున్న వారికి కూడా తిరిగి నూతన మసీదు వద్ద ఉపాధి అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు..ఇగ్బాల్ మసీద్ తో పాటు నగరంలోని కొన్ని మసీదుల పునర్నిర్మాణానికి,,అన్ని మసీదుల్లో సదుపాయాలు, సౌకర్యాలు కల్పనకు సిద్ధంగా ఉన్నామని నసీర్, చిట్టిప్రకటించారు

## పీఎం ఏవై లబ్ధిదారులకు గృహాల నిర్మాణానికి

# మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

### - లబ్ధిదారునికి గృహ నిర్మాణానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు





విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 12
ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 మొదటి దశలో ప్రతి యూనిట్‌కు రూ.2.50 లక్షల యూనిట్ ఖర్చుతో దక్షిణ నియోజకవర్గం లో 21 గృహాల నిర్మాణానికి అనుమతి మంజూరు పత్రాలను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంలో, పీఎం ఏవై (అర్బన్ ) 2.0 కింద ఆమోదించబడిన గృహ నిర్మాణ పత్రాల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతుందని, మధ్యస్థ కుటుంబాలకు మేలు చేసే విధంగా ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ వార్డుల కార్పొరేటర్ లు, కూటమి శ్రేణులు, ఏఐ యమ్. యమ్.నాయుడు, వార్డ్ సెక్రెటరీ రాజశేఖర్ కూటమి నాయుకులు లబ్ధిదారులు పాల్గున్నారు.అనంతరం కైలాస్ మెట్ట, రాంనగర్ వద్ద కోన్ ఎలివేటర్ ఇండియా నూతన బ్రాంచ్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ లిఫ్టులు, ఎస్కలేటర్ తయారీలో కోనే ఉన్నతమైన స్థానాన్ని సంపాదించిందని, స్మార్ట్ సురక్షితమైన మరియు సుస్థిరమైన అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్ ద్వారా నగరాలు భవిష్యత్తును రూపొందించి లక్ష్యంతోనే నూతన బ్రాంచ్ ప్రారంభించమని తెలిపారు. కార్యక్రమంలో సౌత్ ఏషియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# తుపానుతో తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులకు న్యాయం చేయండి : ప్రత్తిపాటి








**- ప్రభుత్వాలు నిర్దేశించిన మద్దతు ధర సక్రమంగా రైతులకు అందించండి : ప్రత్తిపాటి.**
**- కలెక్టర్ కృతికా శుక్లా, మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి నాదెండ్ల మండలం గణపవరంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**నాదెండ్ల నవంబర్ 12 లక్ష్యం న్యూస్**
ప్రతి పత్తి రైతుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) న్యాయం చేయాలని, పల్నాడు జిల్లాలో ఈ ఏడాది రైతాంగం 2.53 లక్షల ఎకరాల్లో, నియోజకవర్గవ్యాప్తంగా 28వేల ఎకరాల్లో పత్తి సాగుచేశారని, ఆఖరి క్వింటావరకు వారి నుంచి కొనుగోలు చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం నాదెండ్ల మండలం గణపవరంలోని మద్ది లక్ష్మయ్య కాటన్ కంపెనీ పక్కనున్న ధనలక్ష్మి కాటన్ ఎంటర్ ప్రైజెస్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి ప్రారంభించి, రైతుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**ఒక్క రైతూ నష్టపోకూడదన్న ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్లు జరపండి..**

అధికవర్షాలతో ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా తగ్గిందని, వచ్చిన కొద్దిపాటి ఉత్పత్తిని రైతుల నుంచి సకాలంలో సేకరించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు వారికి న్యాయంచేయాలని ప్రత్తిపాటి కోరారు. నిబంధనలు సడలించి అయినా రైతుకు మేలుచేసే దిశగా ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల కష్టానికి విలువిచ్చే నాయకుడని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్కరైతుకు కూడా నష్టం జరగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ రైతుల సమస్యలు తెలిసిన నాయకుడని, ఆయన సూచనలు.. ఆదేశాల్ని యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మొంథా తుపాను వల్ల సంభవించిన పంటనష్టాన్ని ప్రభుత్వం ఇప్పటికే అంచనావేసి, కేంద్ర బృందానికి వాస్తవాలు తెలియచేసిందని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి కూడా స్వయంగా రైతుల్ని ఆదుకోవాలని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారన్నారు.

**అవకాశముంటే చిలకలూరిపేటకు మాత్రమే ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయండి..**

సీసీఐ పర్చేజ్, మానిటరింగ్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ, కష్టకాలంలో ఉన్న పత్తిరైతుల్ని ఆదుకోవాలని, క్వింటాలుకు రూ.8,110 కి తగ్గకుండా ధర చెల్లించాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేట, నరసరావుపేటకు మాత్రమే ఒక సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ కృతికా శుక్లాకు విజ్ఞప్తిచేశామని, వీలైతే చిలకలూరిపేట నియోజకవర్గానికి మాత్రమే ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉండేలా చూడాలని కూడా కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. బయట మార్కెట్లతో పోలిస్తే ప్రభుత్వం కొంటున్న శనగ ధరల్లో వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటిని కోరుతున్నామన్నారు.

**దేశంలో ఎక్కడాలేని విధంగా చంద్రబాబు రూ.270కోట్లతో పొగాకు కొనుగోళ్లు చేపట్టారు : మంత్రి గొట్టిపాటి**

గతేడాదితో పోలిస్తే పత్తి మద్దతు ధర 6-7 శాతం పెంచడం జరిగిందని, ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులకు ఎంతచేసినా తక్కువేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభిప్రాయపడ్డారు. బయట మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని క్వింటాకు రూ. 4,500 - 5వేలవరకు ధర చెల్లిస్తున్నారని తెలిసినవెంటనే చిలకలూరిపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు కోరినట్టు మంత్రి తెలిపారు. రైతాంగం తడిచిన పత్తిని పూర్తిగా ఆరబెట్టాకే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అప్పుడే వారు ధర విషయంలో గట్టిగా డిమాండ్ చేయడానికి అవకాశం ఉంటుందని గొట్టిపాటి సూచించారు. సీసీఐ సిబ్బంది నిబంధనల పేరుతో రైతులకు పిచ్చిపట్టించకుండా సరళతరంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే పొగాకు కొనుగోళ్లు జరిపామని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉన్నా పూర్తిగా కొనేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడికి తెలియచేసినట్టు గొట్టిపాటి తెలిపారు. దేశచరిత్రలో ఏ ప్రభుత్వం కూడా పొగాకు కొనుగోళ్లు జరపలేదని, కేవలం చంద్రబాబు గారి చొరవవల్లే ప్రభుత్వం రూ.270 కోట్లు ఖర్చుపెట్టి పొగాకు కొనుగోళ్లు చేపట్టిందన్నారు. అలానే కోకో, మామిడి, శనగ, ఇతర అపరాల కొనుగోళ్లపై కూడా కూటమిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. మొక్కజొన్న బయట మార్కెట్లో రూ.1500ల వరకు కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2,400 వరకు ఉందని గొట్టిపాటి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మార్కెట్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పెంట్యేల శేషయ్య, గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, డిఏవో జగ్గారావు, సిసిఐ డైరెక్టర్, అధికారులు రమేష్, టీడీపీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం... ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశయం : ప్రత్తిపాటి









**-పట్టణంలోని 207 పేద కుటుంబాలకు గృహ మంజూరు పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. : ప్రత్తిపాటి.**
**- కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తైతే జిల్లాలో 11,200 పూర్తయ్యాయి : కలెక్టర్ కృతికా శుక్లా**
**-కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి అర్హులైన పేదకుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 12 లక్ష్యం న్యూస్**
అందరికీ ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని, పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ఆయన జీవితాశయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి పట్టణంలోని 207 పేద కుటుంబాలకు బుధవారం ఆయన ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందించారు. ఒక కుటుంబంతో కలిసి కొత్తగానిర్మించిన ఇంట్లోకి గృహ ప్రవేశం చేసిన ప్రత్తిపాటి.. కలెక్టర్ తో కలిసి ఆ ఇంట్లో దీపం వెలిగించి, లబ్ధిదారుల్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. జనవరి నాటికి పేదలకు 1148 ఇళ్లు అందిస్తాం..పేదల సొంతింటి కలని కూటమిప్రభుత్వం కేవలం 17నెలల్లో నిజం చేసిందని, నేడు రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు జరగడం దేశమే గర్వించాల్సిన అంశమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 207 కుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇళ్లను సకాలంలో నిర్మించి నివాసముంటేనే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందన్నారు. జనవరినాటికి నియోజకవర్గంలో మరో 1148 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పేదకుటుంబాలకు అందించాలనే బృహత్తర లక్ష్యంతో ఉన్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునేవారికి కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు అందిస్తోందని, ఆసొమ్ము లబ్ధిదారులు తిరిగి చెల్లించే పనిలేదన్నారు. అలానే ఇంటినిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే అందిస్తోందని, ఉచిత ఇసుక విధానంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగం కూడా బలోపేతమవుతుందన్నారు. స్థలం లేనివారికి ప్రభుత్వం త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని, పట్టణాల్లోని పేదలకు 2 సెంట్లు, గ్రామీణప్రాంతాల్లోని వారికి 3 సెంట్ల ఉచిత స్థలం అందిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. పేదల గృహసముదాయాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కూటమిప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇళ్ల లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాసాల్లో హాయిగా జీవించవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందడంతో పాటు.. సకాలంలో వారి సొంతింటి కలలు నిజమవుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**పేదల జీవితాశయంతో వ్యాపారం చేసి, తమ ఖజానా నింపుకున్న ఘనులు వైసీపీనేతలు**

పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అంతులేని అవినీతికి పాల్పడ్డారని, వారి జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసానికి పనికిరాని స్థలాలిచ్చి పేదల జీవితాలతో ఆటలాడి, తమ జేబులు నింపుకున్న ఘనత వైసీపీనేతలకు దక్కుతుందన్నారు.

**పేదలు తమకు మంజూరైన ఇళ్లనిర్మాణం పూర్తిచేస్తేనే మరలా ఇళ్లు కేటాయిస్తారు: కలెక్టర్**

ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో వెంటనే నిర్మించుకోవాలని, నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించి ఇళ్లు నిర్మించుకుంటేనే ప్రభుత్వాలు అందించే ఆర్థికసాయం సకాలంలో అందుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రతి కుటుంబం తమకు మంజూరు చేసిన ఇళ్లను త్వరగా పూర్తిచేస్తేనే, మరలా అర్హులైన వారికి ప్రభుత్వాల నుంచి ఇళ్లు కేటాయింపు జరుగుతుందన్నారు. నేడు పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి 3 లక్షల సామూహిక గృహప్రవేశాలు జరిపించారని, ఆ క్రమంలో పల్నాడు జిల్లాలో కూటమిప్రభుత్వం వచ్చాక 11,200 ఇళ్లనిర్మాణం పూర్తైందని, చిలకలూరిపేట నియోజకవర్గంలో 1418 పూర్తయినట్టు కలెక్టర్ వివరించారు. మొంథా తుపాన్ ప్రభావం నుంచి ప్రజల్ని కాపాడటంలో యంత్రాంగం, ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇక్కడ జాయింట్ కలెక్టర్ గా పనిచేశానని, అప్పటికీ, ఇప్పటికీ అభివృద్ధిలో జిల్లాలో, నియోజకవర్గంలో చాలా మంచి మార్పు వచ్చిందన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, డి.ఈ అబ్దుల్ రహీమ్, హౌసింగ్ బోర్డు పిడి బండారు శివలింగం, ఏఈ విజయ్ కుమార్, , ఏఈ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీలో రెచ్చిపోయిన అంబటి :తగ్గని సీఐ :నువ్వెంత అంటే నువ్వు ఎంత అంటూ వాగ్వివాదం



గుంటూరు నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)వైయస్సార్ కాంగ్రెస్ నేత ,మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. బుధవారం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం లో ఆయన తెలిపెట్టిన ర్యాలీ వివాదాస్పదమైంది .ప్రభుత్వ వైద్య కళాశాలలను, ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ ,భారీ ర్యాలీ తలపెట్టారు .అందులో భాగంగా పట్టాభిపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ,వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ తలపెట్టారు, ర్యాలీకి అంబటి రాంబాబు తో పాటు పార్టీ శ్రేణులు ,నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నినాదాలు సాగించారు. ర్యాలీ ఆరంభించారు .ఈ సందర్భంగా పట్టాభిపురం సిఐ గంగా వెంకటేశ్వర్లు తన సిబ్బందితో ర్యాలీ వద్దకు చేరుకున్నారు .ర్యాలీకి అనుమతి లేదంటూ నిలిపివేయించారు. దాంతో ఆగ్రహించిన అంబటి ,సీఐపై విరుచుకుపడ్డారు .ర్యాలీని అడ్డుకుంటే సహించమని కొనసాగించి తీరుతామనిస్పష్టం చేశారు,దాంతోఏమాత్రం వెనక్కు తగ్గనిసీఐ కూడా, ఆయనకు దీటుగా సమాధానం ఇచ్చారు .వాగ్రివాదం ముదిరి,నువ్వు ఎంత అంటే నవ్వెంత అనుకుంటూ పరస్పరం మాటల తూటాలు పేల్చారు .వేలెత్తి ఒకరిపై ఒకరు చూపుకుంటూవివాదం సాగించారు .దాంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత కొనసాగింది అనంతరంఇరు వర్గాలు, కొంత శాంతించడంతో పరిస్థితి సద్దుమణిగింది .సిఐ తీరుపై వైయస్సార్ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభముగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి స్వామి వారి నిత్య కల్యాణం





సింహాచలం లక్ష్యం న్యూస్ నవంబర్ 12
ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# రేపటినుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**చిలకలూరిపేట నవంబర్ 12 లక్ష్యం న్యూస్**
14వ తేదీ నుండి 20వ తేదీ వరకు స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అన్నారు. మంగళవారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి 12. గంటల వరకు సభలు సమావేశాలు, విద్యార్థులకు పలురకాల పోటీలు ఉంటాయన్నారు. చివరి రోజు 20వ తేదీన ముగింపు కార్యక్రమం వుంటుందని, వారంరోజుల పాటు జరిగిన పోటీలలో విజేతలైన చిన్నారులకు బహుమతి ప్రదానం వుంటుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యార్థులను పంపి పుస్తకాల పండుగను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, సభ్యులు ధూళిపాళ్ల వెంకట్రావు, షేక్ సిద్ధాంతి కరిముల్లా, చుక్కా డా. విన్సెంట్ పాల్ , బి.అజయ్ బాబు తదితరులున్నారు.

# పేదోడి గూటికి మంగళం పాడిన ఘనుడు జగన్

## -మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 12 బుధవారం ( లక్ష్యం న్యూస్)**
ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో పేదోడి గూటికి మంగళం పాడారని గత ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగట్టారు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏపీ గృహ నిర్మాణ సంస్థ, %పీఎం% అర్బన్ 2.%శీ% పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలకు అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.., టిడ్కో ఇళ్లను పాడుపెట్టి, ఐదేళ్ల ప్యాలెస్ సేద తీరిన తుగ్లక్ నేడు ధర్నాలంటూ రోడ్డుపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు.పేదలకు స్మశానాల్లో నివేశ స్థలాలు ఇచ్చి.., పులివెందుల పాలేగాళ్ళ మాదిరిగా అంటరానితనాన్ని గుర్తు చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి, ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. 2029 నాటికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అందరికీ ఇల్లు నిర్మించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి..!నియోజకవర్గంలో అర్హులందరూ సమీపంలో ఉన్న సచివాలయంలో నివేశ స్థలాలు, గృహ నిర్మాణాలకు రుణాలకి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలో పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, హౌసింగ్ డీఈ బాలు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - బిసీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి.



**మాచర్ల ఇంచార్జ్ దుర్గి : నవంబర్ 12 బుధవారం (లక్ష్యం న్యూస్)**
రైతులకు లాభసాటి వ్యవసాయం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అడిగొప్పల శ్రీ లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్ నందు బుధవారం జిల్లా కలెక్టర్ సూరజ్ గనోరే తో కలసి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే పత్తికి క్వింటాలకు కనీస మద్దతు ధర, పత్తి నాణ్యత వంటివి తెలిపే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి కనీస మద్దతు ధర రూ. 8, 110 నుంచి ప్రారంభమవుతుందని, కొనుగోలు విషయంలో అంతా పారదర్శకంగా జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి, మాచర్ల మార్కెట్ యాడ్ చైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

# అడిగొప్పల అమ్మవారి సేవలో బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ దుర్గి : నవంబర్ 12 బుధవారం ( లక్ష్యం న్యూస్ )**
దుర్గి మండలం, అడిగొప్పల గ్రామంలో కొలువుదీరిన శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి, వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి జూలకంటిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, సీనియర్ నాయకులు పంగులూరి పుల్లయ్య, గోగుల వెంకటరామిరెడ్డి, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూమోనియా లేని సమాజ స్థాపనే లక్ష్యం

## డాక్టర్ వేముల ప్రియాంక




**తెనాలి నవంబర్12(లక్ష్యంన్యూస్):** న్యూమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం అని నందుల పేట పట్టణ ప్రాథమిక.ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 12వ తేదీన న్యూమోనియా ప్రపంచ న్యూమోనియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారునవంబర్ 12వ తేదీ నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు న్యూమోనియా లక్షణాలను త్వరగా గుర్తిద్దాం - పిల్లల బాల్యాన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం అనే ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. న్యూమోనియా నివారణ కొరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి,స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ శిరీష, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత , డి.ఈ.ఓ. హరికృష్ణ,రాము తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమావేశం : కె.శ్రీదేవి



**కొల్లిపర నవంబర్ 12(లక్ష్యం న్యూస్)**
మండలంలో అధికారులు నిబద్ధతతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెనాలి డివిజనల్ అభివృధ్ధి అధికారి కె.శ్రీదేవి అన్నారు. ఈరోజు సాయంత్రం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి గ్రామాల్లో శానిటేషన్ మరియు మంచినీటి సరఫరా, గ్రామ సచివాలయముల్లో జరుగు సర్వేలపై అవగాహన కల్పిస్తూ 100 శాతం పనులు పూర్తి చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి డివిజనల్ అభివృధ్ధి అధికారి కె.శ్రీదేవితో పాటు తహసిల్దార్ జి.సిద్ధార్థ, ఇంచార్జ్ ఎంపీడీవో సీహెచ్. భార్గవ్ , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 లబ్దిదారుల గృహాలకు భూమి పూజ

**విశాఖపట్నం, నవంబర్ 12.(లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పట్టణ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరైన ఇంటి లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 94 వ వార్డు ముత్యమాంబ కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన %శ్రీ%2.0 ద్వారా ఇల్లు మంజూరైన లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో మరియు 2024 తర్వాత ఈ యొక్క పథకం ద్వారా లబ్ది పొంది గృహ నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేసి 2.0 పథకం ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇంటి నిర్మాణదారుడి కి అందజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ,నగర మేయర్ పీలా శ్రీనివాసరావు
స్థానిక వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు ,93 వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా ,97 వార్డు కార్పొరేటర్ శ్రీమతి వసంత శంకర్రావు ,95 వార్డు కార్పొరేటర్ ముమ్మన దేవుడు ,జోన్ 8 జోనల్ కమిషనర్ శంకర్రావు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాము నాయుడు ,పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయిత సింహాచలం, వార్డు అధ్యక్షులు పెన్నింటి పార్వతి ,గంటల దివాకర్ గారు,కంచిపాటి మధుగారు, సేనాపతి సోమశేఖర్ గారు, డిబిఎల్ సంతోష్ గారు, తమరాడ ఆది బాబు గారు, స్థానిక నాయకులు ,గృహ నిర్మాణ సంస్థ అధికారులు, ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించిన నిమ్మల రామానాయుడు




**చిలకలూరిపేట నవంబర్ 12 లక్ష్యం న్యూస్**
రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చిలకలూరిపేటలోని అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థను బుధవారం సందర్శించారు. ఆయన సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను, ముఖ్యంగా సంస్థచే



నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు.

**అభివృద్ధి కార్యక్రమాలు:**
మంత్రివర్యులు అసిస్ట్ సంస్థ సమాజ శ్రేయస్సు కోసం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను నిశితంగా పరిశీలించారు.

**వృద్ధాశ్రమం సందర్శన**
వృద్ధాశ్రమం నిర్వహణ తీరును, వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలను, సేవలను ప్రత్యక్షంగా చూశారు.

**అభినందన**
అసిస్ట్ సంస్థ చేస్తున్న నిస్వార్థ కృషిని, సమాజానికి అందిస్తున్న సేవలను నిమ్మల రామానాయుడు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అధినేత డాక్టర్ జె. రంగారావు,అసోసియేట్ డైరెక్టర్లు, జె. కృష్ణ హరీష్, ఎం. విష్ణుప్రియ, ఎంఎస్ఆర్‌సి మూర్తి,డిప్యూటీ డైరెక్టర్లు పి. రవిబాబు, ఎం.వి. రామారావుఇతర అసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 12( లక్ష్యం న్యూస్)**
శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు ఈరోజు, నవంబర్ 12, 2025న జరిగింది.విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 15 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలను ఈరోజు లెక్కించారు.
ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శీనా నాయక్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ జరిగింది.
ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో 49 హుండీలలోని 120 సంచులను తెరిచి లెక్కించారు.
ఈ హుండీ లెక్కింపు సందర్భంగా లభించిన కానుకల వివరాలు:
నగదు: రూ. 2,67,93,738/-
బంగారం: 215 గ్రాములు
వెండి: 3 కిలోల 320 గ్రాముల
విదేశీ కరెన్సీ:
1. యుఎస్ఏ (డాలర్లు) - 403
2. సింగపూర్ (డాలర్లు) %- 16
%3. కెనడా (డాలర్లు) %- 25
%4. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సెంట్రల్ బ్యాంక్ (దిర్హామ్స్) - 115
5. సౌదీ (రియాల్స్) - 5
6. ఒమన్ (పైసా) - 285
7. ఒమన్ (రియాల్స్) - 22
8. ఖతార్ (రియాల్స్) - 10
9. కువైట్ (దీనార్) - 14
10. ఆస్ట్రేలియా (డాలర్లు) - 10
11. ఇంగ్లాండ్ (పౌండ్స్) %- 10
%12. థాయిలాండ్ (బాట్స్) - 20



ఈ లెక్కింపు ప్రక్రియను ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) , ట్రస్ట్ బోర్డు సభ్యులు సుకాసి సరిత, టి.రమాదేవి, పద్మావతి ఠాకూర్, కళావతి, రాఘవరాజు, హరికృష్ణ పర్యవేక్షించారు. ఈ లెక్కింపు శ్రీ మల్లికార్జున మహామండపం 6 అంతస్తులో జరిగింది.

# సీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా

**పెదకాకాని, నవంబర్ 12. లక్ష్యం న్యూస్:**
పొన్నూరులో శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం సాయం కోరిన పొన్నూరు నియోజకవర్గ అర్జీదారులకు "ముఖ్యమంత్రి సహాయ నిధి" ద్వారా చెక్కులు పంపిణీ చేశారు.మొత్తం 11 మంది లబ్ధిదారులకు రూ. 12,58,406/- విలువైన చెక్కులను స్థానిక పార్టీ నాయకుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెదకాకాని లూథర్‌గిరి కాలనీకి చెందిన బేతం సుకన్య కుటుంబానికి రూ. 1,21,000/- చెక్కును పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యత అని అనారోగ్యంతో బాధపడే ప్రతి కుటుంబం వెనుక ప్రభుత్వం నిలబడాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పంతోచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రవేశపెట్టారు. ఈ నిధి ద్వారా వేలాది కుటుంబాలు ఆర్థికంగా భరోసా పొందుతున్నాయని తెలిపారు.పేదలకు, మధ్యతరగతి ప్రజలకు వైద్య చికిత్సలో ఆర్థిక భారం తక్కువ కావాలనే ఉద్దేశంతో ఈ సాయం అందజేస్తున్నామని. ఎవరికైనా అవసరం ఉన్నా వెంటనే అర్జీ పెట్టుకుంటే లబ్ది పొందేందుకు కృషి చేస్తామని ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయమని భవిష్యత్తులో మరింతమంది లబ్ధిదారులకు సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్, పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు,



పెదకాకాని మండల టిడిపి నేతలు కోలాటపు మాణిక్యరావు,లింగంగుంట అశోక్,అమిరె చిన్నా పలువురు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు లబ్దిదారులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విశాఖలో జరుగుతున్న సిఐఐ సమిట్

# భారీగా విజయవంతం చేయాలని రాజుగౌడ్ పిలుపు

### ఆంధ్రప్రదేశ్ రాష్టానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలని ఆకాంక్షిస్తున్నాం

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 12**
ఈ నెల 14,15 తేదీల్లో విశాఖలో సి ఐ ఐ పెట్టుబడుల సమ్మిట్ జరగబోతోందని, నగరంలో కొత్త రోడ్లు వేస్తున్నందుకు కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామనీ విశాఖ నగర జనసేన నాయకులు, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి రాజు గౌడ్ యాత అన్నారు. పెట్టుబడులు రావాలంటే రోడ్లు, రవాణా మరియు మౌలిక వసతులు చాలా అవసరమని, నగరానికి మంచి చేస్తే



కచ్చితంగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తారని ఆంధ్ర రాష్ట్ర బీసీ ప్రజా సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి, జనసేన విశాఖ నగర బీసీ నాయకులు కోసూరి శ్రీనివాసరావు ఆయన అన్నారు, రాష్ట్రంలోనే విశాఖ సుందర నగరమని, ఈ సమ్మిట్ కి లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్న పెద్ద



కంపెనీలా యాజమాన్యానికి ఋషికొండ పాలస్ లో ఆతిద్యం ఇవ్వాలని రాజు గౌడ్ యాత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ లో ఉన్న తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ లా మార్చగలిగితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని సూచన చేసారు.

# 14న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విశాఖ రాక

## - ఏర్పాట్లను సమీక్షిస్తున్న కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

విశాఖపట్నం,లక్ష్యం న్యూస్ నవంబరు,12
ఈ నెల 14వ తేదీన ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విశాఖపట్నం రానున్నారు. ఈ నెల 14వ తేదీన ఉదయం 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్నం చేరుకొని అక్కడ నుండి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ కు చేరుకుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఇంజనీరింగ్ గ్రౌండ్ లో అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం ఉదయం 8.55 గంటలకు 30వ సిఐఐ పార్ట్ నర్షిప్ లో పాల్గొంటారు. అదే రోజున ఉదయం 11.15 గంటలకు బయలుదేరి ఐఎన్ఎస్ డేగ చేరుకొని అక్కడ నుండి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఈమేరకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ %వీచీ% హరేందిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి ,ఉప రాష్ట్రపతి సెక్యూరిటీ ఆఫీసర్ సింగ్,జాయింట్ కలెక్టర్,మయూర్ అశోక్,ఇతర ఉన్నత అధికారులు %ఎజం% మూర్తి ఆడిటోరియం లో ఏర్పాట్లపై సమీక్ష చేశారు.ఉప రాష్ట్రపతి పర్యటనకు అన్ని పటిష్టమైన ఏర్పాట్లు , పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా,పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సమావేశం లో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

గురువారం ,13-11-2025

# పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబుతో సాకారం - చీరాల ఎమ్మెల్యే



మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే మద్దూరి మాల కొండయ్య





**బాపట్ల నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)**

ఈ రోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు: చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకములో మన ఇల్లు - మన గౌరవం లో భాగంగా ఈరోజు చీరాల టౌన్ లో 1వ వార్డు 300 కాలనీలో గృహ లబ్ధిదారులను గృహప్రవేశం చేయించి, గృహ పత్రాలను శాసనసభ్యులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సొంతిళ్లు ఉండాలనే ఎన్టీఆర్ గారి ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని.సిఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్ల కేవలం 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నాం. %భాహీూ(ఖ) – దీూజ: 2,13,180 ,్రాహీూ (+): 66,397 ,్రావీజీవీ% : 5,980 గృహాలు.. ఇలా మొత్తం 2,85,557 గృహాలను పూర్తి చేయడమైంది.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చర్యలు చేపట్టి 3 లక్షల గృహాలను పేదలకు చంద్రబాబు అందించనున్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని తెలిపారు.మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.. 17 నెలల్లో మూడు లక్షల ఇళ్లు కట్టి లబ్ధిదారులకు అందజేస్తున్నాం.ఈ కార్యక్రమలో మున్సిపల్ కమిషనర్ రషీద్, అనపర్తి రత్నబాబు, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ సుబ్బయ్య, కౌన్సిలర్ సత్యానంద, పిక్కి నారాయణ, మస్తాన్ రావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# పేదల విద్య, వైద్యం ప్రైవేటీకరణ కారాదు

## మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి






**బాపట్ల రూరల్ నవంబర్12( లక్ష్యం న్యూస్):**

వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బాపట్ల మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు, వైసీపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.బుధవారం బాపట్ల పట్టణంలో వైసిపి పార్టీ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి నాయకత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగంలో నె నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది సమాజవాది పార్టీ తరఫున బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు సమావేశంలో పాల్గొని ప్రసంగించినపట్టి చిత్రం. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

# కలెక్టర్ కృతిక శుక్లా మురికిపూడి గ్రామం సందర్శన

**చిలకలూరిపేట నవంబర్ 12 లక్ష్యం న్యూస్**

మండలంలోని మురికిపూడి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో నడుస్తున్న గొర్రెల పెంపక ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సందర్శించారు.ఈ సందర్భంగా గొర్రెల పెంపకందారు ఉసర్తి విజయకుమారి మాట్లాడుతూ, 1.13 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు.అందులో 25 లక్షలు ప్రథమ విడత సబ్సిడీగా కేంద్ర ప్రభుత్వం నుంచి లభించగా, 50 లక్షలు బ్యాంకు రుణంగా పొందినట్లు వివరించారు.ప్రస్తుతం రెండేళ్లుగా ఐదు వందల నెల్లూరు బ్రౌన్ జాతి ఆడ గొర్రెలు, ఇరవై ఐదు మగ పోతులతో గొర్రెల పెంపకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పశుసంవర్ధక శాఖ సిబ్బంది



నిరంతరం నట్టల నివారణామందులు, అన్ని రకాల టీకాలు సమయానికి వేస్తున్నారని తెలిపారు.గడ్డి కత్తిరించు యంత్రం (చాఫ్ కట్టర్) ఉపయోగించి గడ్డి తయారు చేసుకోవడంలో సౌలభ్యం కలుగుతోందని, గడ్డి సాగు కోసం ఒక ఎకరం భూమి ఉందని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా మేజిస్ట్రేట్



కృతిక శుక్లా మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి అనుమతి లభించిన పశు సంవర్ధక ప్రాజెక్టులను బ్యాంకు అధికారులు, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుని వేగంగా పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

# పేదల సొంతింటి కల సాకారమవుతున్న చరిత్రాత్మక రోజు



**గుంటూరు నవంబర్ 12 (లక్ష్యం న్యూస్) .**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడారు.నేడు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 560 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అన్న ఎన్టీఆర్ గారి "ప్రతి పేదవాడికి సొంత ఇల్లు" ఆశయాన్ని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కేవలం 16 నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా కూటమి ప్రభుత్వం సమయానికి పనులు పూర్తి చేసిందని ఆమె చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి ప్రభుత్వం సాయం అందిస్తోందని పేర్కొన్నారు.2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మాధవి గ స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వం పేదల ఇళ్ల పేరుతో జగన్ రెడ్డి ప్రభుత్వం భారీ మోసం చేసిందని, "సెంటు పట్టా" పేరుతో రూ.7,500 కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిందని ఆమె తీవ్రంగా విమర్శించారు. పేదవారికి సెంటు ఇస్తానని చెప్పి తానే విలాసవంతమైన ప్యాలెస్‌లలో సేదతీరారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నవంబర్ 12,లక్ష్యం న్యూస్**

బుధవారం నందిగామ పట్టణం కాకాని నగర్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ మండలం మరియు పట్టణ గ్రామ, వార్డు, మండల, పట్టణ కమిటీ, క్లస్టర్ యూనిట్ ఇన్ఛార్జులు మరియు బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బహుళ ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "పార్టీలో పదవి దక్కడం కూడా గౌరవప్రదమైన అంశం" అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ %-% "అది చిన్నదా, పెద్దదా అనే తేడా లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పకుండా దక్కుతుంది. మనబోతుల శ్రీరామ్ పార్టీ ప్రారంభ దశల నుండి నిబద్ధతతో, చెక్కుచెదరని విధంగా పనిచేస్తూ సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్గా ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు.అదేవిధంగా "కోట్లలో మనకూ ఒక పదవి దక్కడం గౌరవప్రదమైన విషయం" అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లోనుండి బయటకు తీసుకువస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ఒక తాటిపై నడిపిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన వన్నె చేకూరుతోందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సేవలను ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు చేర్చాలని సూచించారు. "బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు పార్టీకి వెన్నెముకలు. ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పని చేస్తే పార్టీ బలోపేతం అవుతుంది, ప్రజా విశ్వాసం మరింత బలపడుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొచ్చుల సుబ్రహ్మణ్యం బోసు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, మండల/పట్టణతెదేపా నేతలు, గ్రామ/వార్డు నేతలు, కూటమి నేతలు, టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగా నియమితులైన బాధ్యులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయాలని సంకల్పించారు.

# రబీ పంటపై సమగ్రహ సంరక్షణ చర్యలపై అవగాహన సదస్సు




**పెదకాకాని, నవంబర్ 12. లక్ష్యం న్యూస్:**

మండల పరిధిలోని నంబూరు గ్రామం రైతు సేవా కేంద్రం లో పొలంబడి ,పొలంపిలిస్తుంది కార్యక్రమం లో భాగం గా డిస్ట్రిక్ట్ అగ్రికల్చరల్ అడ్వైజరీ అండ్ ట్రాన్స్ఫర్ ఆఫ్ టెక్నాలజీ సెంటర్ ( ఏరువాక కేంద్రం) గుంటూరు నుంచి వచ్చిన శాస్త్రవేత్త ఎ.మనోజ్ మరియు స్థానిక వ్యవసాయ అధికారి కె.రమణకుమార్ సారథ్యం లో గుంటూరు వారి సౌజన్యం తో నంబూరు గ్రామ రైతులకి రబీ పంట లలో సమగ్ర సస్యరక్షణ చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాస్త్రవేత్త మనోజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా శాస్త్రవేత్త మనోజ్ రైతులతో మాట్లాడుతూ వరి లో వచ్చు వివిధ చీడపీడల యాజమాన్యం గురించి వివరం గా తెలిపినారు.అదే విధం గా వరి అనంతరం సాగు చేయబడే పెసర, మినుము పేర్లలో తగిన యాజమాన్య చేర్యలు గురించి చెప్పియున్నారు.స్థానిక వ్యవసాయ అధికారి వరి ధాన్యం సేకరణ లో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాలు గురించి చెప్పినారు.తదుపరి చిలువూరు రోడ్ లోని కొన్ని వరి పంట పొలాలను సందర్శించి తెగులని పరిశీలించి తగు యాజమాన్య పద్ధతులు చెప్పినారు.

# తుపాను సాయం త్వరగా అందించండి - యం.పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్



పార్లమెంటరీ స్థాయి సంఘ సమావేశంలో తుఫాను నష్టం వివరించి సాయం కోరుతున్న బాపట్ల ఎంపీ తేన్నేటి కృష్ణ ప్రసాద్

**బాపట్ల నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)**

మంథా తుఫాన్ దాటికి పూర్తిగా దెబ్బతిన్న బాపట్ల నియోజకవర్గానికి కేంద్ర సాయం తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కేంద్రాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర హోం వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను ఇటీవల అతలాకుతలం చేసిన 'మొంథా' తుఫాను వల్ల రాష్ట్రంలో జరిగిన భారీ నష్టాన్ని ఆయన కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.పలు జిల్లాల్లో పంట నష్టం, రహదారుల విధ్వంసం, మౌలిక సదుపాయాల నష్టం గణనీయంగా జరిగిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తుఫాను ప్రభావం నుంచి రాష్ట్రం త్వరగా కోలుకోవడానికి, సహాయక చర్యలు, పునరుద్ధరణ పనుల కోసం రూ. 5,265 కోట్ల తక్షణ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని అభ్యర్థించి అట్లుగా ఎంపీ కార్యాలయం వారు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్‌కు నిధులు త్వరితగతిన విడుదల చేసి, రైతులను, సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న పేద ప్రజలను ఆదుకోవాలని కోరినట్లుగా తెలిపారు.

# 3వ జోన్ లో నవంబరు 25న బహిరంగ వేలం

## ప్రకటన చేసిన జోనల్ కమిషనర్ ::కె.శివప్రసాద్

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబరు 12:::**



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలో పలు వాణిజ్య సముదాయాలలో ఖాళీగా వున్న షాపు రూములకు, రెడ్డి వీధిలో గల కమ్యూనిటీ హాల్ నకు నవంబరు 25న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 3వ జోన్ పరిధిలో గల యం.వి.పి కాలనీ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.04,10,11,12,13,14,15%ఽ%16 లకు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.08 , 09 లకు, జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.06 నకు, ఆర్.కె.బీచ్ రోడ్, ఎకో-బజార్, వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.02 , 03 లకు మరియు బి.టి.ఆర్ కాలనీ, రెల్లివీధి లో గల కమ్యూనిటీ హాల్ కు 3 సంవత్సరముల కాలమునకు గుత్తలకు ఇచ్చుటకు గాను తేది: 25-11-2025 న ఉదయం 11 గంటలకు జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# యడవల్లిలో ఏపీఎండిసి భూములను పరిశీలన చేసిన కలెక్టర్ కృతిక శుక్లా



చిలకలూరిపేట నంబర్ 12 లక్ష్యం న్యూస్

మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ)కు కేటాయించిన భూములను బుధవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పరిశీలించారు. ఈ పరిశీలనకార్యక్రమంలో చిలకలూరిపేట మండల తహసీల్దార్ షేక్ హుస్సేన్,ఆర్డీవో హేమలతతో పాటు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. భూసంబంధిత రికార్డులు, కేటాయించిన సర్వే నంబర్లు, భూముల ప్రస్తుత స్థితి వంటి అంశాలను కలెక్టర్ సమీక్షించారు. భూమి వినియోగంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భన సందర్భంగా కలెక్టర్ భూముల పరిరక్షణ, రికార్డుల అప్‌డేట్, భూసేకరణ సంబంధిత అంశాలపై సూచనలు జారీ చేశారు.

# రామాయణం రుక్మిణమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట నవంబర్ 12 లక్ష్యం న్యూస్**

పట్టణ ప్రముఖులు ఆవుల పోతురాజు పెద్ద కుమార్తె రామాయణం రుక్మిణమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, గ్రంధి ఆంజనేయులు పట్టణంలోని గాంధీపేట లో వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

# ఢిల్లీ లో మంత్రి నారా లోకేష్ కి టిడిపి ఎంపీలు ఘనస్వాగతం

## సహచర ఎంపీలతో స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్



**ఢిలీనవంబర్ 12లక్ష్యం న్యూస్**

ఢిల్లీ : విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి కర్టెన్ రైజర్ ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు బుధవారం ఢిల్లీ విచ్చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ ఎంపీలు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఎంపీలు బైరెడ్డి శబరి, సానా సతీష్,ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాల్సిన

## సమయం ఆసన్నమైంది..ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ !!

**లక్ష్యం న్యూస్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఈ విధంగా రాసుకొచ్చారు. అందులో.. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది హిందువుల భక్తి, విశ్వాసాలకు ప్రతీక అని అభివర్ణించారు. అలానే తిరుమల లడ్డూ కేవలం తీపి పదార్థం కాదని, భక్తుల సమిష్టి భావోద్వేగం అని పవన్ అన్నారు. ప్రతి భక్తుడు లడ్డూని తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకోవడం దైవానుగ్రహం పంచుకున్నట్లేనని చెప్పారు. మరోవైపు సెక్యులరిజం అనేది ఒకపక్కకు మాత్రమే పరిమితం కాకూడదని అన్నారు. అన్ని మతాలనూ, విశ్వాసాలనూ సమానంగా గౌరవించడమే నిజమైన లౌకికత అని ఆయన స్పష్టం చేశారు. ఒక మతంపై వ్యాఖ్యలు చేస్తూ మరొక మతాన్ని కించపరచడం సెక్యులరిజం కాదని.. ఇలాంటి ధోరణులు సమాజంలో విభజనకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఇక ప్రతి సంవత్సరం సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శించి.. శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం పొందుతున్నారని పవన్ గుర్తు చేశారు. ట్వీట్‌లో, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. ఈ బోర్డు హిందూ ఆలయాలు, ఆచారాలు, భక్తుల విశ్వాసాల పరిరక్షణ కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇది ఏ ఒక్క వర్గం నిర్ణయం కాదని.. అన్ని మతాల, అన్ని వర్గాల, అన్ని భాగస్వాముల ఏకాభిప్రాయంతో ఈ బోర్డు ఏర్పాటవ్వాలి. మన సనాతన సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని మనందరం కృషి చేయాలని పవన్ కళ్యాణ్ అన్నారు.

# రాష్ట్ర దాసర కార్పొరేషన్ డైరెక్టర్ మనబోతుల శ్రీరామ్ కి ఘన సత్కారం

**నవంబర్ 12 లక్ష్యం న్యూస్**

నందిగామ పట్టణంలోని కాకాని నగర్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో రాష్ట్ర దాసర కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన మనబోతుల శ్రీరామ్ తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయనను హృదయపూర్వకంగా అభినందించారు. నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల



సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి,కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీరామ్ కి తంగిరాల సౌమ్య శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. డైరెక్టర్ పదవిలో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# అండర్-14 రాష్ట్ర సెలక్షన్‌కు ఎంపికైన మంద మహికి ఘన సత్కారం

నవంబర్ 12 లక్ష్యం న్యూస్,

అండర్-14 రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టులో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగాలపాడు విద్యార్థి మంద మహి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంద మహిని శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం. మహి వంటి యువ క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్రానికి పేరు తెచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి" అని అన్నారు.

కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు డి. లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు జి. సరిత, వి. శ్రీనివాసరావు, ఎన్. శ్రీహరి, ఎస్ఎంసి చైర్మన్ షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. వారు మహికి అభినందనలు తెలియజేస్తూ,మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పోలీస్ ఉద్యోగి సర్వీస్ కు సంబంధించిన సమాచారాన్ని వేగవంతంగా ఆన్‌లైన్ చేయాలి

**- నవంబర్ 30 నాటికి ప్రతి పోలీస్ ఉద్యోగి పూర్తి వివరాలు ఈఎస్ఎం (ఎంప్లాయీ సర్వీస్ మేనేజ్మెంట్ సిస్టమ్) నందు పొందుపరచాలి**

**- ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయితే, సిబ్బంది తమ వివరాలను స్వయంగా తెలుసుకునే సౌలభ్యం ఉంటుంది**

**- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్**



**బాపట్ల నవంబర్ 12(లక్ష్యం న్యూస్)**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న పోలీస్ ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించిన సమాచారం ఎంప్లాయీ సర్వీస్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎం) ద్వారా ఆన్‌లైన్ చేయు ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా జరుగుతున్న ఈఎస్ఎం ప్రక్రియను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. సిబ్బంది సర్వీస్ బుక్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం, అందులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, రోజువారీగా నమోదవుతున్న ఉద్యోగుల వివరాల సంఖ్య తదితర వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి పోలీస్ ఉద్యోగికి సంబంధించిన శాఖపరమైన, వ్యక్తిగత వివరాలను కచ్చితంగా ఈఎస్ఎంలో పొందుపరచాలని, నవంబర్ 30 నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రక్రియ వేగవంతం చేయడానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన 18 మంది పోలీస్ సిబ్బందిని జిల్లా పోలీస్ కార్యాలయానికి రప్పించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమాచారం పొందుపరిచే ప్రక్రియలో లోపాలు లేకుండ ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించుకొని సరైన సమాచారాన్ని మాత్రమే సిస్టమ్‌లో పొందుపరచాలన్నారు. ఈ ప్రక్రియను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రతి రోజు ఎంతమంది పోలీస్ ఉద్యోగుల వివరాలు ఈఎస్ఎం లో నమోదు చేశారనే నివేదికను సమర్పించాలని అధికారులకు తెలిపారు. ఈఎస్ఎం ప్రక్రియ పూర్తయిన తర్వాత, పోలీస్ ఉద్యోగులు తమ శాఖపరమైన వివరాలు తెలుసుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే అవసరం లేకుండా, ఎక్కడినుండైనా ఈఎస్ఎం సిస్టంలో లాగిన్ అయి తమ వివరాలను స్వయంగా చూసుకోగలుగుతారని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఏవో బి.శ్రీనివాసరావు, వివిధ సెక్షన్ లకు చెందిన సూపరింటెండెంట్ లు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తల త్యాగాలే పార్టీకి ఘనమైన పునాది

- సంస్కరణలతో మూర్తీభవించిన మహనీయులు అన్న ఎన్టీఆర్..!
- చంద్రబాబు విజన్ తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు..!
- చంద్రబాబు పాదాల సాక్షిగా జీవితాంతం రుణపడి ఉంటా..!
- కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి




**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 12 బుధవారం ( లక్ష్యం న్యూస్ )**

కార్యకర్తల త్యాగాలతో పునాదులు వేసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం మానుకొండ కళ్యాణమండపంలో నియోజకవర్గ టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లు, మండల, గ్రామ పార్టీల కమిటీ సభ్యులతో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి.. పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా కష్టపడి సీనియర్ కార్యకర్తలను వేదికపై ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులతో పదవీ బాధ్యత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సంస్కరణలతో మూర్తీభవించిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ..., సమాన హక్కులు రిజర్వేషన్లు కల్పించిన సంఘసంస్కర్త నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులు యొక్క త్యాగాలను పార్టీ ఎప్పుడూ మరవదని.., పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం కొవ్వొత్తి మాదిరిగా చంద్రబాబు నాయుడు కరిగిపోతున్నారని, భవిష్యత్తు తరాలకు ఆయన ఒక రోల్ మోడల్ అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ నుంచి రాజధాని, పోలవరం, రాష్ట్రానికి పెట్టుబడుల వరద వంటివి పుట్టుకొచ్చాయని, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# CSR సమ్మిట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

- నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే

-త్వరలో సిఎస్ఆర్ ప్రతినిధులు నరసరావుపేటలో పర్యటన

**నరసరావుపేట నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)::**

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) సమ్మిట్ - 2వ ఎడిషన్ హైదరాబాదులోని శిల్పకళా వేదికలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యాపారవేత్తలు సమాజ సేవను తప్పనిసరిగా చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, పారదర్శకతా మరియు %జూ=% నిధుల పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అనేది కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వ్యాపారవేత్త యొక్క నైతిక బాధ్యత. కార్పొరేట్ వ్యాపారవేత్తలు సమాజ సేవ తప్పనిసరిగా చేయాలి. పర్యావరణ పరిరక్షణ కోసం నిధులు కేటాయించాలి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, పారదర్శకతతో వ్యాపారం చేయాలి. వారు చేసే వ్యాపారంలో రెండు శాతం నిధులను %జూ=% రూపంలో ప్రజలకు పంచాలి. ఇది మాత్రమే కాకుండా, సమాజ భవిష్యత్తును రక్షించడానికి కీలకం" అని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. "మా నియోజకవర్గంలో రోడ్లు, విద్య, ఆరోగ్యం, సాగునీటి సరఫరా, మహిళా సాధికారత వంటి అనేక అభివృద్ధి పనులు చేయవలసి ఉంది. ఈ పనులకు %జూ=% నిధులు ఎంతో




ఉపయోగపడతాయి. కార్పొరేట్ సంస్థలు, %చీ+ూం% మధ్య మరింత సహకారం ఏర్పడితే, గ్రామీణ ప్రాంతాల్లో గొప్ప మార్పు తీసుకొస్తుంది" అని చెప్పారు. ముఖ్యంగా %జూ=% ప్రతినిధులను నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని కోరుకున్న ఎమ్మెల్యే, "%జూ=% ప్రతినిధులు మా ప్రాంతానికి వచ్చి, స్థానిక అవసరాలను అర్థం చేసుకుని, జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాలి. ఇది సమాజ ఇంపాక్ట్‌ను రెట్టింపు చేస్తుంది" అని సూచించారు. సౌత్ ఇండియా లార్జెస్ట్ %జూ=% సమ్మిట్‌లో 1,500 మందికి పైగా కార్పొరేట్ లీడర్లు, %జూ=% ప్రొఫెషనల్స్, పాలసీ మేకర్లు, %చీ+ూం% పాల్గొన్నారు. ప్రతీక్ ఫౌండేషన్, %జూ=చీశీష% సంఘటన చేసిన ఈ సమ్మిట్ సస్టైనబుల్ డెవలప్మెంట్, సోషల్ ఇన్నోవేషన్, కోలాబరేటివ్ పార్ట్నర్షిప్స్ వంటి అంశాలపై చర్చించింది. ఈ ఈవెంట్ %జూ=%ని మరింత ఎఫెక్టివ్‌గా మార్చి, దక్షిణ భారతదేశంలో సోషల్ ఇంపాక్ట్‌ను పెంచడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమ్మిటికి హాజరైన ఎమ్మెల్యేలు, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ వంటి ప్రముఖులతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అనేక అంశాలను చర్చించారు.

# నరసరావుపేట లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక నిరసన ర్యాలీ

- ర్యాలీలో భారీగా పాల్గొన్న యువత
- గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నింగినంటిన నీలిరంగు జెండా
- ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ర్యాలీతో కూటమి ప్రభుత్వానికి సవాల్ విసిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
- కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలు చీదరించుకుంటున్నారు
- తక్షణమే ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

ప్రజా ఉద్యమ ర్యాలీలో పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి






**నరసరావుపేట నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట లో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మల్లమ్మ సెంటర్ మీదుగా ఆర్డిఓ ఆఫీస్ వరకు నిర్వహించిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమ వ్యతిరేక ర్యాలీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ముఖ్యంగా యువత భారీగా పాల్గొని తమ నిరసనను కూటమి ప్రభుత్వానికి తెలియచేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో పట్టణ వీధులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలను 2021 బి 22లో ప్రారంభించుకోవడం జరిగింది. జిల్లాకు ఒక ప్రభుత్వ కాలేజీ ఉండాలనే ఆలోచనతో,అనేకమంది పేదవాళ్ళు కరోనా కాలంలో చనిపోవడం జరిగిందనీ, ఇది చూసి చలించిన మనసున్న మనిషిగా జగనన్న ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందనీ, అంతలోనే ప్రభుత్వ మారడం వల్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం వారి అనుచరులకు, మరియు తమ పార్టీ వాళ్లకి కట్టబెట్టాలని చూడటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఒక్కొక్క కాలేజీని 66 సంవత్సరాల కు లీజ్ కు మరియు ఎకరానికి ?1000 వెయ్యి రూపాయలకు టెండర్లు పిలవటం వాస్తవం కాదా చంద్రబాబు నాయుడు మిమ్మల్ని ఒకటే ప్రశ్న అడుగుతున్నా భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఒక్క మెడికల్ కళాశాలనైనా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పిన దాఖలాలు ఉన్నాయా మీకు ఛాలెంజ్ చేసి అడుగుతున్న ఇది ఒక ఆంధ్ర ప్రదేశ్ లోనే జరిగిందన్నది నిజం కాదా గతంలో 14 సంవత్సరాలు నీవు ముఖ్యమంత్రి చేశావు ఇప్పుడు ఇంకో రెండు సంవత్సరాలు మొత్తం నీ 16 సంవత్సరాల పరిపాలనా కాలంలో ఒక్క మెడికల్ కాలేజ్ అయినా తీసుకుని రావడం నీకు చేత అయిందా జగన్మోహన్ రెడ్డి కి పేరు వస్తుందనే ఒక దుర్మార్గపు ఆలోచనలతో ఈ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే కార్యక్రమం చేస్తున్నది నిజం కాదా వైఎస్సార్ పార్టీ ఒక్కటే కాదు జనసేన ,తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్ళు కూడా ఈ కళాశాలల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తున్నారు. ఈరోజు రాష్ట్రంలో అదనంగా 2750 సీట్లు పేద విద్యార్థులకు వస్తాయి,ఈ రాష్ట్ర యువత ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లకుండా జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఈ కళాశాలలను తీసుకురావడం జరిగిందనీ,గతంలో మన రాష్ట్ర విద్యార్థులుఒక్కొక్క సీటుకి కోట్లు ఖర్చుపెట్టి చదువుకుంటున్న మాట వాస్తవం కాదా మన రాష్ట్రంలో ప్రస్తుతం 6000 సీట్లు ఉన్నాయి ఇంకో రెండు వేల సీట్లు పెరుగుతాయి కర్ణాటకలో 8800 సీట్లు ఉన్నాయి , మనది పేద రాష్ట్రం 2000 సీట్లు అదనంగా వస్తే పేదవాళ్ళు చదువుకోరా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రవేటీకరణ ద్వారా పదివేల కోట్లు దోచుకోవడానికి ప్లాన్ చేస్తున్నది వాస్తవం కాదా ఒక పథకం ప్రకారం మెడికల్ కళాశాలలో అమ్ముకునే కార్యక్రమం చేస్తున్నారు. 1400 సీట్లు అమ్ముకుంటే ఐదు సంవత్సరాలలో పదివేల కోట్లు చంద్రబాబు మరియు లోకేష్ లకు వస్తాయి. ఇది ఒక పెద్ద స్కాం ఈ నిర్ణయం వెనక్కి తీసుకుపోతే ఈ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం గతంలో లాగా ఈరోజు ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తే ప్రజలు ఊరుకోరు అప్పట్లో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తొమ్మిది మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తే ప్రజా వ్యతిరేక నిరసనలతో ఆ ప్రభుత్వం కూలిపోయింది రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేసి ఆ ప్రభుత్వాన్ని కూల్చేశారు ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.ఈ రాష్ట్రాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మేసే కార్యక్రమం చేస్తున్నారు. విజయవాడలో 450 కోట్ల ఆర్టీసీ స్థలాన్ని అమ్మేశారు వైజాగ్లో 8,00కోట్ల స్థలాన్ని లులు మాల్ కి చౌకగా అమ్మేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ మరియు రిసార్ట్ ప్రైవేటు పరం చేస్తున్నారు మేము డిమాండ్ చేస్తున్నాం పేదవాడి ఆరోగ్యం బాగుపడాలంటే ఈ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలి ఈ నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు మరియు యువతకు అభినందనలు తెలియజేశారు.

# అద్దె బకాయిలు చెల్లించని షాపులు సీజ్ చేస్తాం: కమిషనర్ వేణుబాబు.

**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 12**

**బుధవారం ( లక్ష్యం న్యూస్ )**
మాచర్ల పురపాలక సంఘానికి చెందిన షాపులలో వ్యాపారాలు నిర్వహించుకునేవారు అద్దె బక్కాయిలు వెంటనే చెల్లించాలని, లేకుంటే వారి షాపులను సీజ్ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు హెచ్చరించారు. బుధవారం పురపాలక శాఖ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది మాయాబజార్, కూరగాయల మార్కెట్, ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న షాపుల్లో వ్యాపారాల నిర్వహిస్తు అద్దె బకాయలు ఉన్న వ్యాపారస్తులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 50 వేలకు పైగా బకాయి ఉన్న మాయాబజార్ లోని ఆరు షాపులను సీజ్ చేశారు. కూరగాయల మార్కెట్లో 35000రూపాయలు పైబడి బకాయి ఉన్న వ్యాపారస్తులకు హెచ్చరికలు చేశారు. కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని అద్దె బకాయలు వెంటనే చెల్లించాలని కోరారు. సుమారు 12 లక్షల వరకు బకాయిలు ఉన్నట్లుగా తెలిపారు.


హెచ్చరిస్తున్న మున్సిపల్ అధికారులు

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడండి...




**రాజమహేంద్రవరం:( లక్ష్యం న్యూస్ )**
తెలివైన పేద విద్యార్థుల డాక్టర్లు అవ్వాలన్న ఆశలను నాశనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు....జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న 17 మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం... దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు విరమించేదాక జగనన్న పార్టీ పోరాటం ఆగదు.రాజమండ్రి సిటీ లో పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన ర్యాలీ లో మార్గాని భరత్ ....రాజమండ్రి సిటీ కంబాల చెరువు, లలితా జ్యూవెలరీ గాంధీ బొమ్మ వద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ నిరసిస్తూ వై. యస్.ఆర్.సి.పి పార్టీ పిలుపు మేరకు పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు, పార్టీ శ్రేయోభిలాషులు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది..తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి వినతి పత్రం అందచేసి ర్యాలీ ని ప్రారంబించారు.. ర్యాలీలో నాయకులు మహిళామణులు కార్యకర్తలు మరి ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున వందలాది బైక్ లతో పాల్గొన్నారు.ర్యాలీకి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభించింది..దేవీ చౌక్ సెంటర్, లక్షివారపు పేట మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారిణికి వినతి పత్రం అందచేశారు..భరత్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం విద్యార్థుల భవిత మీద ఎంతో దూరదృష్టి ఉన్న మన జగనన్న పేద మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చదివే విధముగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు తరువాత పదవి లోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారు..దీనికి నిరసనగా జగనన్న పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగముగా ఇవాళ ఈ ర్యాలీ చేపట్టామని ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుంది అని భరత్ పేర్కొన్నారు...ప్రజలకు మేలు చేయాలని ఈ ప్రభుత్వం ఆశిస్తే ప్రైవేటీకరణ ఆపాలని లేని పక్షంలో మా పోరాటం సాగుతూనే ఉంటుంది అని పేద పిల్లల చదువు కు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని భరత్ తెలిపారు....

# టిడ్కో అపార్ట్మెంట్లు లో ..పోలీసులు తనిఖీలు....



**కోనసీమ జిల్లా మండపేట ( లక్ష్యం న్యూస్ ):**
అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు...అనుమానితుల పై నిఘా.రికార్డు లేని మోటర్ సైకిళ్ళు స్వాధీ నం.. అప రిచితులకు. ఇళ్ళు. అద్దె కి. ఇవ్వొద్దు.రామచంద్రపురం డీఎస్పీ.మండపేట గొల్లపుంత ఏరియా లో ఉన్న టిడ్కో అపార్ట్మెంట్ ల్లో బుదవారం ఉదయం పోలీసులు.కాట న్.సెర్చ్.నిర్వహి ంచారు.రామచంద్రపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 76 మంది సిబ్బంది, 13 టీము లు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ నేతృత్వం లో మండపేట టౌన్, రూరల్ సి ఐ లు సురేష్, దొర రాజు ల ఆద్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఇంటి నీ పరిశీలించారు. రికార్డు సరియైన పత్రాలు లేని మోటర్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆకస్మికంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ఆయా ఇళ్ళ లో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారా, గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర చట్ట వ్యతిరేక చర్యలు చేస్తున్నారా అనే దానిపై ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు చెప్పారు. గోల్డ్, అధిక మొత్తం లో నగదు ఉన్నాయా అనేది తనిఖీ చేశామన్నారు. చోరీ వాహనాలు ఉన్నాయా అనేది పరిశీలించినట్లు చెప్పారు. అనుమానితుల ఉన్నారా అని కూపీ తీసామన్నారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ ఉంటున్న వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇక్కడ నివసిస్తున్న వారికి వారి చుట్టూ పక్కల ఎవరు ఉంటున్నారు, ఎవరెవరు వస్తున్నారు, ఎవరేమి చేస్తున్నారు అనే అంశాలు అవగాహన కల్పించామని చెప్పారు. ఇంటి యజమానులు తప్పనిసరిగా అద్దెకు ఇచ్చే సమయం లో పూర్తి వివరాలు తెలుసుకొని అద్దె కు ఇవ్వాలన్నారు. ఎవరు, ఎక్కడి నుండి వచ్చారు ఇక్కడ ఏమి చేస్తారు అనే విషయాలు తెలుసుకోవాలని సూచించారు. ఆయా అద్దెకు ఇచ్చిన ఇళ్ల లో ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే ఇంటి యజమానులు పైనా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం 1632 ఇళ్లు తనిఖీలు చేశామన్నారు. 25 మోటర్ సైకిల్ లు సీజ్ చేశామని చెప్పారు. దీనికి సంబంధించిన రికార్డు లు చూపించి వాహనాలు తీసుకుని వెళ్లొచన్నారు. ఒక అనుమానితుడిని అదుపులో తీసుకొని విచారిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమం రాయవం ఎస్ ఐ సురేష్ బాబు, అంగర ఎస్సై, రూరల్ ఎస్ఐ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పల్నాటి వీరారాధన ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి:- వెంకటేశ్వర్లు నాయక్



**నవంబర్ 12,కారంపూడి, (లక్ష్యం న్యూస్)**
ఈ నెల 19 నుంచి 23 వరకు జరగబోయే పల్నాటి వీరారాధన ఉత్సవాల ఏర్పాట్లను సిద్ధం చేయాలని కారంపూడి తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కారంపూడి పట్టణంలోని వీరుల ప్రాంగణమును బుధవారం తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ వీరుల గుడి పీఠాధిపతి విజయ్ తో కలసి అయన పరిశీలించారు. వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుండి పల్నాటి వీరారాధన ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. పక్కన నాగులేరు వాగును కూడా పరిశుభ్రం చేసే బాధ్యతలు కూడా త్వరలో చేపడతామని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు కూడా వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఐదురోజుల పాటు జరగబోయే ఉత్సవాలను ఎంత ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# నగరంలో బుధవారం కూడా కొనసాగిన ఆకస్మిక భద్రతా తనిఖీలు




గుంటూరు నవంబర్ 12 (లక్ష్యం న్యూస్) ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన ఉగ్ర దాడి నేపథ్యంలో, గుంటూరులో భద్రతా బలగాల తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి .రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లాలో ,జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంది .బుధవారం నాడు రైల్వే స్టేషన్, బస్టాండ్లలో ,ఏ ఎస్ పి ఆధ్వర్యంలో పోలీస్ జాగిలం, బృందాలు తనిఖీలు నిర్వహించాయి. రైల్వే స్టేషన్ లోని వివిధ ప్లాట్ఫారాలలో జాగిలాలు తిరిగాడాయి. మాదకద్రవ్యాలు ,పేలుడు పదార్థాలు వంటి పసిగట్టే విధంగా క్లూస్ టీమ్స్ తనిఖీలు సాగించాయి. అలాగే బస్టాండ్ లో ,పార్సిల్ కార్యాలయం వద్ద, ప్లాట్ఫామ్స్ వద్ద ,వివిధరవాణా విభాగాల వద్ద ,ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతాల్లో పోలీసు బృందాలు ,ఆకస్మిక తనిఖీలు సాగించాయి .ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్ల నేపథ్యంలో వెంటనే పోలీస్ యంత్రాంగం, బుధవారం కూడా విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది ,వాహనాల గస్తీని పర్యవేక్షిస్తుంది ,స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుంది .ఎస్పీ జిందాల్ ఆధ్వర్యంలో ఈ భద్రతా తనిఖీలు సాగుతున్నాయి.అనుమానిత వ్యక్తులు, అనుమానితవాహనాలు, పార్సిల్లు వస్తువులు ఎవరైనా గమనిస్తే 112 కు ఫోన్ చేయవలసిందిగా ఎస్పీ కార్యాలయం సూచించింది.

# ఎంఎఎం కళాశాల ఆఫ్ ఫార్మసీ నందు వరల్డ్ న్యుమోనియా డే కార్యక్రమం





**నరసరావుపేట నవంబర్ 12 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట కేసానుపల్లి గ్రామంలోని ఎం.ఏ.ఎం. కళాశాల ఆఫ్ ఫార్మసీ లో వరల్డ్ న్యుమోనియా డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డాక్టర్ ఎన్. రాంప్రసాద్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు న్యుమోనియా వ్యాధి గురించిన అవగాహన కల్పించారు. న్యుమోనియా ఒక శ్వాసకోశ సంబంధిత తీవ్రమైన వ్యాధి అని, సరైన సమయానికి నిర్ధారణ మరియు చికిత్స పొందడం ఎంత ముఖ్యమో వివరించారు. చిన్న పిల్లలు, వృద్ధులు మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమని, టీకాల ద్వారా దీన్ని నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాదరావు అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలలో పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసీ విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో వ్యాధి నివారణపై అవగాహన కల్పించడం విద్యార్థుల సామాజిక బాధ్యతగా భావించాలని అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేటర్లు డాక్టర్ కె. నాగలక్ష్మి మరియు శాలేమ్ రాజు, సమన్వయపరిచారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO